www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -310 ఆదివారం15 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం



మున్సిపల్ ఫలితాలపై పార్టీ నేతలతో సీఎం రేవంత్

గెలిపించిన సీనియర్ మంత్రులకు అభినందనలు

భద్రాద్రి కొత్తగూడెంపై కుదిరిన అవగాహన

మేయర్ సిపిఐకి, డిప్యూటీ మేయర్ కాంగ్రెస్‌కు

సీఎం రేవంత్‌తో పల్లా వెంకట్ భేటీలో నిర్ణయం



**హైదరాబాద్/ఫిబ్రవరి 14 ప్రజావినికిడి,** తెలంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. మనపట్ల ప్రజల నమ్మకం పెరిగేలా అభివృద్ధి సాగాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేయడమే కాకుండా.. నిజామాబాద్, కొత్తగూడెం కార్పొరేషన్లలో మేయర్ పీఠాలను కైవసం చేసుకునే వ్యూహాలపై దిశానిర్దేశర చేశారు. మిగతాది 2లో...

## రూ.1,60,504 కోట్ల పనులకు కేంద్ర కేబినేట్ ఆమోదం

అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం

ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు



**న్యూఢిల్లీ/ఫిబ్రవరి 14ప్రజావినికిడి,** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. మిగతాది 2లో...

## స్థానిక ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదు

### మున్సిపల్ ఎన్నికల్లో మా కార్యకర్తలు వీరోచితంగా పోరాడారు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్ **ఫిబ్రవరి 14ప్రజావినికిడి,** మున్సిపల్, గ్రామపంచాయతీలాంటి స్థానిక సంస్థల ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండబోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లోకల్ అంశాలు, అధికారంలో ఉన్నవారికే అనుకూలంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసిందని ఆరోపించారు. అదే విధంగా మా పార్టీ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో గట్టిగా కొట్లాడారని అన్నారు. గతంలో పార్లమెంట్ ఎన్నికల తర్వాత అడ్డగోలుగా మాట్లాడిన వారికీ ఈ ఎన్నికలే సమాధానమని గుర్తు చేశారు. ఈ ఫలితాలు తమకు అనుకూలంగా ఉన్నాయనిమిగతాది 2లో...

## ఐఏఎస్ అరవింద్ కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్రం ఓకే

ఇప్పటికే కేటీఆర్ విచారణకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్

ఫార్ములా ఈ-కార్ రేసు కేసు చార్జిషీట్‌కు రెడీ అవుతున్న ఏసీబీ



హైదరాబాద్ **ఫిబ్రవరి 14ప్రజావినికిడి,** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి కేంద్ర డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ) విభాగం రాష్ట్ర ఏసీబీకి అనుమతినిస్తూ సమాచారాన్ని పంపింది. 2023లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫార్ములా ఈ-కార్ రేసు నిర్వహణకు సంబంధించి విదేశీ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.54.88 కోట్లను బదిలీ చేశారంటూ ఏసీబీలో కేసు నమోదైన విషయం విదితమే. ఆ సమయంలో హెచ్‌ఎండీఏ ప్రత్యేక అధికారిగా ఉన్న ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ తమ సంస్థ ఖాతా నుంచి ఈ డబ్బును విదేశీ కంపెనీకి పంపించడానికిమిగతాది 2లో...




## సవాళ్లు ఎన్నున్నా అభివృద్ధికి పెద్దపీట

బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు

రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు

మూలధన వ్యయం రూ. 53,915 కోట్లుగా అంచనా 2లో.

## రైతుభరోసా విడుదలకు రంగం సిద్ధం



2లో.

# మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

(మొదటి పేజీ తరువాయి)

మంచి ఫలితాలు సాధించారని మంత్రులు, సీనియర్ నేతలను అభినందించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని కల్పించామన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత ముందుకెళ్లాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఫలితాలను బేరీజు వేసుకుని మరింతగా పార్టీని పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. హంగ్ అసెంబ్లీలు ఉన్నచోట వాటిని దక్కించుకునేలా వ్యూహాత్మకంగా కదలాలని అన్నారు. ఇందులో మంత్రులు, పిసిసి చీఫ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చినా, నిజామాబాద్, కొత్తగూడెంలలో మేయర్ పదవులను దక్కించుకోవడంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. నిజామాబాద్‌లో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ఎంఐఎం పార్టీతో చర్చలు జరపాలని పీసీసీ చీఫ్‌కు సీఎం రేవంత్ సూచించారు. కొత్తగూడెంలో స్వతంత్ర అభ్యర్థులు, ఇతర చిన్న పార్టీల మద్దతు కూడగట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నిర్ణయించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై మంత్రులను, కార్యకర్తలను అభినందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను మా ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే చేసి చూపించింది. మా సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ స్థాయిలో ఫలితాలు వచ్చాయని ఆయన కొనియాడారు. ఎన్నికల విజయం కేవలం ఆరంభం మాత్రమేనని, అసలైన అభివృద్ధి ఇప్పుడే మొదలవ్వాలని మంత్రులకు సీఎం సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు, మంత్రులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను, సంక్షేమ ఫలాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్నికలనూ ఎదుర్కోవాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, తాజా పరిణామాలు, కొత్తగూడెం కార్పొరేషన్ గురించి చర్చించారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ కూటమి (కాంగ్రెస్-22, సీపీఎం-1) 23 డివిజన్లలో విజయం సాధించింది. సీపీఐకి 22, బీఆర్ఎస్-8, భాజపా-1, స్వతంత్రులు 6 డివిజన్లలో గెలుపొందారు. స్వతంత్రుల్లో ఒకరు సీపీఐ నాయకుడు కావటంతో ఆ పార్టీ బలం కూడా 23కు చేరింది. మిగిలిన ఐదుగురు స్వతంత్రుల్లో ముగ్గురు, బీఆర్ఎస్ నుంచి గెలిచిన వారిలో ముగ్గురు హస్తం గూటికి చేరటంతో కాంగ్రెస్ కూటమి బలం 29కు పెరిగింది. అయితే భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్‌పై ఉత్కంఠ వీడింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్ రెడ్డి సమావేశం కావడంతో ఉత్కంఠకు తెరపడింది. కొత్తగూడెం కార్పొరేషన్ అంశంపై చర్చించిన నేతలిద్దరూ ఓ అంగీకారానికి వచ్చారు. మేయర్ పోస్ట్ సీపీఐకి, డిప్యూటీ మేయర్ పోస్ట్ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. దీంతో కొత్తగూడెం కార్పొరేషన్ అంశం ఓ కొలిక్కి వచ్చింది. కాగా, ఈ కార్పొరేషన్‌లోని 60 డివిజన్లకు ఈనెల 11న ఎన్నికలు జరగ్గా.. 13న ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ 22, సీపీఐ 22, బీఆర్ఎస్ 8, సీపీఎం 1, బీజేపీ 1, స్వతంత్రులు 6 స్థానాల్లో జయకేతనం ఎగురవేశారు. మరోవైపు కొత్తగూడెం కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ 8 డివిజన్లను సొంతం చేసుకుంది. అయితే, వారంతా కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరిగింది. దీనిపై ఆ 8మంది కార్పొరేటర్లు స్పందించారు. మేయర్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం చెప్పిందే తమకు శిరోధార్యమంటూ తేల్చి చెప్పారు. పార్టీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని ప్రకటించారు. ఈ మేరకు బీఆర్ఎస్ కార్పొరేటర్లు అమ్ముడు పోయారంటూ చేసే ప్రచారం అవాస్తమంటూ వీడియో విడుదల చేశారు.

# ఐఏఎస్ అరవింద్ కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్రం ఓకే

(మొదటి పేజీ తరువాయి)

అనుమతించారనే ఆరోపణ ఉంది. అయితే ఆ సమయంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ అనుమతి ఇవ్వడం వల్లే తాను ఆ డబ్బును ఫార్ములా ఈ-కార్ రేసుకు సంబంధించిన విదేశీ కంపెనీకి పంపించడానికి ఆమోదం తెలిపినట్టు అరవింద్ కుమార్ ప్రభుత్వ కార్యదర్శికి పంపిన లేఖతో పాటు ఏసీబీ జరిపిన విచారణలోనూ తెలిపారు. దీంతో ఈ కేసులో ప్రధాన నిందితుడిగా కేటీఆర్, రెండో నిందితుడిగా అరవింద్ కుమార్, మూడో నిందితుడిగా హెచ్‌ఎండీఏ సీఈఓ బీఎల్‌ఎన్ రెడ్డి, నాలుగో నిందితుడిగా విదేశీ కంపెనీని చేరుస్తూ ఏసీబీ ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసింది. అనంతరం ఈ కేసులో పైముగ్గురు నిందితులను ఏసీబీ క్షుణ్ణంగా విచారించింది. ఇక కోర్టులో చార్జిషీటు వేయడానికి ఇప్పటికే ప్రజా ప్రతినిధి అయిన కేటీఆర్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి రాష్ట్ర గవర్నర్ అనుమతిని ఏసీబీ తీసుకుంది. ఇక కేంద్రంలోని డీఓపీటీ అధీనంలో ఉండే సివిల్ సర్వీసు అధికారి అయిన అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతిని ఇవ్వాలని గత మూడు నెలల క్రితం ఏసీబీ.. ఆ విభాగానికి లేఖ రాసింది. ఎట్టకేలకు అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి డీఓపీటీ నుంచి ఏసీబీకి అనుమతి లభించింది. దీంతో ఈ కేసులో నిందితులపై చార్జిషీటు వేయడానికి డైరెక్టర్ జనరల్ చారు సిన్హా నేతృత్వంలోని ఏసీబీ దర్యాప్తు బృందం నడుం బిగించింది. ఈ వారంలోనే కోర్టులో చార్జిషీటు వేసే అవకాశం ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలో కేటీఆర్ తో పాటు ఇతర నిందితులను ఏసీబీ అరెస్ట్ చేస్తుందా అనే ఉత్కంఠ నెలకొంది.

# స్థానిక ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ అనడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఒక ముఖ్యమంత్రి, జాతీయ అధ్యక్షుడిని తెచ్చి ప్రచారం చేసినా, ఆ పార్టీకి గతంలో కంటే తక్కువ ఓట్లు, వార్డులు వచ్చాయని తెలిపారు. ఎక్స్ అఫీషియో సభ్యులకు సంబంధించిన నిబంధనల విషయంలో ప్రభుత్వానికి కూడా స్పష్టత లేదన్నారు. నిన్నటి దాకా కలెక్టర్లు ఒక మాట, చీఫ్ సెక్రెటరీ ఒక మాట చెప్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న నిబంధనలపై ఎవరికీ స్పష్టత లేదని తెలిపారు. "ఫార్ములా అంశాన్ని ప్రభుత్వం మళ్లీ తెరపైకి తీసుకొస్తున్నది. ఇప్పటికే నాలుగు సార్లు విచారణ పేరుతో పిలిచి చేసిందేమీ లేదు. మరోసారి తమాషా కోసమే పిలవబోతున్నారు. ఎన్ని సార్లు విచారణ చేసినా మాకేమీ ఇబ్బంది లేదు" అని కేటీఆర్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాలుగు స్థానాలు మాత్రమే గెలిచిందని గుర్తు చేశారు.మున్సిపల్ మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాల ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది. శనివారం ఆపార్టీ జనరల్ సెక్రెటరీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలోని లీగల్ సెల్ బందం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలిసి వినతి పత్రం అందించింది. ఎన్నికల్లో నిబంధనలు పాటించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరింది.

# రూ.1,60,504 కోట్ల పనులకు కేంద్ర కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బెల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా-బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- త్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

# జాతీయ రహదారిపై విమాన ల్యాండింగ్ సౌకర్యం

## అసోంలో ల్యాండ్ అయిన ప్రధాని మోడీ విమానం



గౌహతి **ఫిబ్రవరి 14ప్రజావినికిడి,**భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. అస్సాం పర్యటన నిమిత్తం అక్కడకు చేరుకున్నారు. దిబ్రూగఢ్ - మోరాన్ జాతీయ రహదారిపై నిర్మించిన అత్యవసర ల్యాండింగ్ ఫెసిలిటీ రోడ్డుపై మోదీ ప్రయాణించిన ప్రత్యేక విమానం దిగింది. దీంతో అస్సాంలో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైనట్టయింది. ఆ తర్వాత.. మోదీ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఏర్పాటుచేసిన యుద్ధ, రవాణా, ఎయిర్‌క్రాఫ్ట్‌ల వైమానిక ప్రదర్శనను వీక్షించారు. ఈ ఈఎల్ఎఫ్ గురించి ఎక్స్ వేదికగా ప్రత్యేక పోస్ట్ చేశారు. క్లిష్ట సమయంలో సహాయ కార్యకలాపాలకు, అత్యవసర ప్రతిస్పందనకు ఈ ఫెసిలిటీ కీలకం కానుందని పేర్కొన్నారు మోదీ. ఈశాన్య భారతదేశంలో ఏర్పాటుచేసిన ఈ ఎమ్జ్గ÷న్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ(ఇఒఈ).. చైనా సరిహద్దుకు 300 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇటీవల నిర్మించిన 4.2 కిలోమీటర్ల ఈ హైవేపై రఫేల్, సుఖోయ్ వంటి యుద్ధ విమానాలను ల్యాండ్ చేయవచ్చు. అంతేకాకుండా.. అత్యవసర పరిస్థితుల్లో సైనిక, పౌర విమానాలను దింపేందుకూ ఇది ఉపయుక్తం కానుంది. దిబ్రూగఢ్ ఎయిర్‌పోర్ట్, చబువా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్లలో కార్యకలాపాలు నిర్వహించలేని సందర్భాల్లో దీనిని ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకోవచ్చు.దీంతో సరిహద్దు ప్రాంతాల్లో ఏమైనా ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు.. భారత వాయుసేన వేగంగా స్పందించేందుకూ మార్గం సుగమం కానుంది. టేకాఫ్, ల్యాండింగ్ రెండింటికీ అనుకూలంగా ఈ ఫెసిలిటీని డిజైన్ చేశారు. పశ్చిమ, ఉత్తర, మధ్య భారతంలో ఇప్పటికే ఈ ఈఎల్ఎఫ్‌లు ఉన్నాయి.

# రైతుభరోసా విడుదలకు రంగం సిద్ధం

హైదరాబాద్ **ఫిబ్రవరి 14ప్రజావినికిడి,:**తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు శుభవార్త చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల పక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా నిర్ణయం చేసినట్లు తెలుస్తోంది. రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సిఎం రేవతం చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది.




# సవాళ్లు ఎన్నున్నా అభివృద్ధికి పెద్దపీట

అమరావతి
**ఫిబ్రవరి 14ప్రజావినికిడి,**

2026-27కు సంబంధించిన వార్షిక బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.3,32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఏపీ అసెంబ్లీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా పరుగులు పెట్టించాలనే సంకల్పం లాంటిదని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. వరుసగా మూడోసారి ఆయన బడ్జెట్‌ని ప్రవేశ పెట్టారు. ఒకసారి ఒటాన్ అకౌంట్ బడ్జెట్.. రెండు సార్లు పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన పయ్యావుల.. రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు, మూలధన వ్యయం రూ. 53,915 కోట్లగా అంచనా వేశారు. రెవెన్యూ లోటు రూ. 22,002 కోట్లు, ద్రవ్య లోటు రూ. 75,868 కోట్లగా అంచనా వేశారు. అయితే, రాష్ట్ర రెవెన్యూ లోటు గణనీయంగా తగ్గింది అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. 2025- 26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ. 41, 118.36 కోట్లుకు చేరింది. 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ. 22, 002.50 కోట్లు ఉంది. 2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రూ. 80,567.47 కోట్ల ద్రవ్య లోటుగా నమోదు అయింది. ఇక, 2026-27బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్య లోటు రూ. 75,868.09 కోట్లుగా ఉండొచ్చని అంచనా.

2026-27 వార్షిక బ్జడెట్: రూ.3,32,205 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం: రూ.2,56,143 కోట్లు,మూలధన వ్యయం: రూ.53,915 కోట్లు,రెవెన్యూ లోటు: రూ.22,002 కోట్లు,ద్రవ్య లోటు: రూ.75,868 కోట్లుగా చూపారు. ప్రధానంగా రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు, రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు, 'వీబీ జీ రామ్ జీ'కి రూ.8,365 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ.5,451 కోట్లు, పరిశ్రమలకు రూ.3,161 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సర్దుబాటు నిధి రూ.1,500 కోట్లు, స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు, జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు కేటాయించారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ.9,906 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు, పోలవరం రూ.6,105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన
రూ.1,927 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, మత్స్యకార సేవలో రూ.260 కోట్లు, పంటల బీమా రూ.250 కోట్లు, పీఎం కృషి సించాయి యోజన రూ.190 కోట్లు కేటాయించారు. సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు కేటాయింపులు పరిశీలిస్తే ...ఎన్టీఆర్ భరోసా - రూ.27,719 కోట్లు,దీపం 2.0 - రూ.2,601 కోట్లు, వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతు - రూ.2,320 కోట్లు, స్త్రీశక్తి - రూ.1,420 కోట్లు, వీకర్ సెక్షన్లకు సబ్సిడీ, ఉచిత విద్యుత్ - రూ.600 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలో - రూ.450 కోట్లు, తల్లికి వందనం



రూ.9,668 కోట్లు
స్త్రీ, శిశు సంక్షేమం రూ.4,581 కోట్లు,ఉపకార వేతనాలు రూ.3,836 కోట్లు ,మగ్ర శిక్ష రూ.2,946 కోట్లుఉన్నత విద్య రూ.2,566 కోట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం- రూ.2,161 కోట్లు ,మనబడి మన భవిష్యత్ రూ.1,500 కోట్లు, నైపుణ్యాభివృద్ధి కిరూ.1,232 కోట్లు,పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా రూ.707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్రకు రూ.654 కోట్లు, యువత, క్రీడలు రూ.438 కోట్లుకేటాయించారు. శాఖల వారిగా బ్జడెట్ కేటాయింపులు పరిశీలిస్తే... వ్యవసాయ అనుబంధ రంగాలు - రూ.13,598 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ - రూ.22,942 కోట్లు, మున్సిపల్ శాఖ - రూ.14,539 కోట్లు
జలవనరుల శాఖ - రూ.18, 224 కోట్లు, పాఠశాల విద్యాశాఖ - రూ.32,308 కోట్లు, ఇంధన శాఖ - రూ.13,934 కోట్లు, సాంఘిక సంక్షేమ శాఖ - రూ.11,118 కోట్లు, కార్మిక శాఖ - రూ.735 కోట్లు, గృహ నిర్మాణ శాఖ - రూ.6357 కోట్లు, రోడ్లు, భవన నిర్మాణాల శాఖ - రూ.9,856 కోట్లు, హోం శాఖ - రూ.9,165కోట్లు కేటాయించారు. ఇక ఇతర కేటాయింపులు పరిశీలిస్తే ..పోలీస్ శాఖకు 3 వేల కొత్త వాహనాలుకొత్త పోలీస్ అకాడమీ కోసం 94 ఎకరాలు,ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు,జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు,స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు,విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ.28,000 కోట్లు,రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30,000 కోట్లు, కేటాయించారు. వరుసగా మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం తన అదృష్టమని అన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా బ్జడెట్ రూపొందించినట్లు తెలిపారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాయలసీమ రైతుల కలలను సాకారం చేసేది బడ్జెట్ అన్నారు. కుటుంబాన్ని నడిపిస్తున్న గృహిణికి భరోసా ఇచ్చేది బడ్జెట్ అని చెప్పుకొచ్చారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలో పరుగులు పెట్టించాలనే సంకల్పం తమది అని స్పష్టం చేశారు. బ్రాండ్ చంద్రబాబు వల్లే స్వర్ణాంధ్ర సాకారమన్నారు ఆర్థిక మంత్రి . గూగుల్‌తో ఏపీ ప్రభుత్వం చేసుకుంది బాహుబలి ఒప్పందమని తెలిపారు. రైతుల కలలను నెరవేర్చేలా, యువతకు ఉద్యోగవకాశాలు కల్పించేలా, తన బిడ్డలను చక్కగా పెంచాలనే తల్లికి భరోసా ఇచ్చేలా బడ్జెట్ ఉందన్నారు. పాలన ఎలా చేయకూడదో అనేది గత ప్రభుత్వ రాష్ట్రానికి చేసిన నష్టాన్ని చూస్తే అర్థమవుతుందని తెలిపారు . గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దేలా 2024లో బడ్జెట్ ప్రవేశపెడితే... స్వర్ణాంధ్ర విజన్-2047కు బాటలు వేస్తూ 2025లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామని చెప్పారు. ఆర్థిక విధ్వంసం ఎదుర్కొన్న రాష్ట్రాన్ని సరిదిద్దడానికి రెండేళ్ల సమయం ఎంత మాత్రమూ సరిపోదని మంత్రి చెప్పారు. ÷రాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టంతో పాటు... గత ప్రభుత్వ పాలన కూడా తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు మంత్రి. చాలా సవాళ్లు ఉన్నా రాష్ట్రం చెప్పుకోదగ్గ స్థాయిలో అభివృద్ధి జరిగిందని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. ఇప్పటి వరకు ఏం సాధించాం... ఇంకా ఏం సాధించాలనే అంశాల ఆధారంగా బ్జడెట్ రూపొందించామని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని ప్రాంతాల్లోనూ అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఈ బడ్జెట్‌ను తీర్చిదిద్దామన్నారు. కాగితాలకే పరిమితం కాకుండా... క్షేత్ర స్థాయిలో సంక్షేమాన్ని అమలు చేయడమే లక్ష్యంగాబడ్జెట్ రూపొందించామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు..

## ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి..

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్.. -17న"ఛలో సమాచార భవన్"కు పిలుపు..

**ప్రజావినికిడి,(హైదరాబాద్): ఫిబ్రవరి 14:** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ,పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్‌మెంట్ తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు.ఆ రోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం(సమాచారభవన్) ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వహకులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు, చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తోక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు,వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం



చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ, చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని,ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ.. కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు.ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు.దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐరిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# భారతీయ వలసదారుల భద్రతను బలోపేతం చేస్తాం

## : భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ..



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ డిజిటల్ కార్యక్రమాలు భారతీయ వలసదారుల భద్రతను బలోపేతం చేస్తున్నాయనీ పేర్కొంది.విదేశాంగ మంత్రిత్వ శాఖ చేపట్టిన డిజిటల్ కార్యక్రమాలు అదేవిదంగా కేంద్రీకృత డేటాబేస్ భారతీయ వలసదారుల గుర్తింపు ధృవీకరణను భద్రతను మరింత బలోపేతం చేశాయనీ వెల్లడించింది. వ్యవస్థల డిజిటలైజేషన్ వల్ల పాస్‌పోర్ట్ సేవలు వేగవంతంగా మరింత విశ్వసనీయంగా మారడమే కాకుండా, విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు అత్యవసర పరిస్థితుల్లో తమకు సంబంధించిన భారత మిషన్లతో త్వరగా సంప్రదించగలుగుతున్నారనీ ఈ సమాచారాన్ని రాజ్యసభలో ప్రశ్నకు సమాధానంగా విదేశాంగ శాఖ రాష్ట్ర మంత్రి కిర్తి వర్ధన్ సింగ్ తెలిపారు.రాజ్యసభ సభ్యుడు డా.కె. లక్ష్మణ్ ఫిబ్రవరి 12న ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయుల సంక్షేమం,భద్రత, రక్షణ చర్యలు మంత్రిత్వ శాఖతో పాటు భారత మిషన్లు చేపట్టిన డిజిటల్ కార్యక్రమాల గురించి ప్రశ్నించారు.దీనికి సమాధానంగా మంత్రి సింగ్ మాట్లాడుతూ, భారతీయ వలసదారుల భద్రత రక్షణ భారత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యతలలో ఒకటని తెలిపారు. ఏంఏడిఏడి పోర్టల్, సిపిజిఆర్ఏఎంఎస్ ద్వారా విదేశాల్లో ఉన్న భారతీయులు లేదా భారతీయ మూలాలు కలిగిన వ్యక్తులు అత్యవసర పరిస్థితుల్లో తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని చెప్పారు.

# ఒప్పో కే 14 ఎక్స్ 5జి మార్కెట్లోకి విడుదల

## ప్రారంభ ధర రూ.13,499




**ప్రజావినికిడి, (హైదరాబాద్):** ఒప్పో భారత్ లో కే 14 ఎక్స్ 5జీ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. దీర్ఘకాలిక వినియోగం కోసం రూపొందించిన ఈ ఫోన్‌లో 6500 ఏంఏహెచ్ బ్యాటరీ,45 డబ్ల్యూ ఫాస్ట్ ఛార్జింగ్,120 హెచ్ జెడ్ 6.75-అంగుళాల డిస్‌ప్లే, మీడియా టెక్ డిమినిసిటీ 6300 ప్రాసెసర్, 50 ఎంపీ ఏఐ కెమెరా, ఆండ్రాయిడ్ 15 ఆధారిత కలర్స్ 15 ఉన్నాయనీ పేర్కొంది. ప్రీమియం డిజైన్, ఐపి 64 రక్షణ ఏఐ ఫోటోగ్రఫీ ఫీచర్లతో ఇది రూ.15,000 లోపు విభాగంలో మంచి ఆల్‌రౌండర్‌గా నిలుస్తోందనీ వెల్లడించింది.4 జీబి ప్లస్ 128 జీబి 6 జీబి ప్లస్ 128 జీబి వేరియంట్‌ల ధరలు వరుసగా రూ.14,999, రూ.16,999 కాగా బ్యాంక్ ఆఫర్‌లతో రూ.13,499, రూ.15,499 వరకు లభించవచ్చని పేర్కొంది.ఫిబ్రవరి 16 నుంచి ఒప్పో ఇ-స్టోర్, ఫ్లిప్‌కార్ట్‌లో ఐసీ బ్లూ,ప్రిజం వైలెట్ రంగుల్లో విక్రయం ప్రారంభమవుతుందనీ తెలిపింది. ప్రీ-బుకింగ్‌లు ఇప్పటికే మొదలయ్యాయనీఈఎంఐ సైతం అందుబాటులో ఉన్నాయనీ పేర్కొంది.

# యంగ్ షాద్ నగర్..

## ఉప్పొంగిన యువ రక్తం.. వరించిన ఘనవిజయం.. - ఈ విడత సత్తా చాటింది ఎక్కువ శాతం యువకులే..

## కొంచెం కొత్తగా ఆలోచించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ అగ్ర నాయకులు..











**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఒకవైపు కొమ్ములు తిరిగిన యోధులు పోటీలో ఉన్నప్పటికీ చక్కని వ్యూహాలతో ముందుకు వెళ్లి, ప్రతి ఒక్కరిని కలిసి తమ గెలుపును ఖాయం చేసుకున్న యువకులు ఈ ఎన్నికల్లో ప్రత్యేకంగా కనిపిస్తారు. రాజకీయాల్లో ఎంతో అనుభవమున్న అభ్యర్థులను ఫలితం ఓడించిన వారితో పాటు, ఓడిపోయినప్పటికీ ప్రత్యర్థులను ముచ్చెమటలు పట్టించిన వారు కూడా ఉన్నారు. మొత్తానికి కాంగ్రెస్ అగ్ర నేతలు యువ నాయకులను నమ్మి అవకాశం ఇచ్చినందుకు దానిని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు.ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఉప్పొంగిన యువ రక్తాన్ని ఒక్కసారి పరిశీలిస్తే..

### అదరగొట్టారంతే

అనుభవం ఉన్న నాయకులతోపాటు ఈ విడత కొత్త రక్తం ఉప్పొంగే యువకులకు కూడా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆలోచించి ఈసారి ఎక్కువ శాతం యువకులకే అవకాశం ఇచ్చారు. యువకులు కూడా దానిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నారు. ముఖ్యంగా అత్యధిక మెజారిటీతో 14వ వార్డులో గెలిచిన అందె మోహన్ ను తీసుకున్న,ఏడవ వార్డులో 636 ఓట్ల భారీ మెజారిటీని సాధించిన కొప్పునూరు ప్రవీణ్ ని తీసుకున్న యువకులే.వీళ్ల మాత్రమే కాదు.. కాంగ్రెస్ లో రెండవ వార్డు అభ్యర్థి బచ్చలి నరేష్, ఐదవ వార్డులో సింగపాగ శిరీష, ఆరో వార్డులో రాజు నాయక్, పదవ వార్డులో శ్రావణి,12వ వార్డులో కలంకారి దిలీప్,20వ వార్డులో పినమోని గోపాల్,26వ వార్డులో ఎస్పీ శివ ఇలాంటి వాళ్లంతా యువ రక్తాలే.ఇక బీఆర్ఎస్ లో కూడా నందారం అశోక్ యాదవ్, చల్లా వాణి,ఒగ్గు విజయలక్ష్మి, బిజెపిలో అశోక్ , స్వతంత్ర అభ్యర్థి సుధీర్ యువరక్తాలే.ఏమాత్రం తొందరపాటు ప్రదర్శించకుండా ఓటర్లతో సన్నిహితంగా మెదిలి మంచి ఫలితాలను వీళ్ళు అందుకున్నారు. అద్భుతమైన విజయాలు సాధించి భేష్ అనిపించుకున్నారు.

### ఓడిన గెలిచారు..

ఇక గెలిచిన అభ్యర్థులు మాత్రమే కాదు.. ఓడిన అభ్యర్థులు కూడా ప్రత్యర్థులకు ముచ్చమటలు పట్టించారు. ఇలాంటి వారిలో కూడా యువరక్తాలు కనిపిస్తాయి. ముఖ్యంగా 24 వ వార్డులో మూడు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉన్న అగ్గనూరు విశ్వం కుటుంబాన్ని ఢీ కొట్టిన యువకుడు వంశీ తన తల్లి తరపున ప్రచారం చేసి ప్రత్యర్థులకు చెమటలు పట్టించాడు. హోరాహోరీ గా జరిగిన ఈ పోరులో కేవలం 42 ఓట్ల తేడాతో ఓటమికి గురయ్యాడు. అదేవిధంగా 12వ వార్డులో స్వతంత్రంగా పోటీ చేసిన ఆకుల ప్రదీప్,ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన జెపి లాంటి యువకులు కూడా పోరాట



పటిమను కనబరిచారు. స్వతహాగా ఓడిపోయిన రాజకీయంగా సత్తా చాటి తమకు రాజకీయ భవిష్యత్తు ఉందని నిరూపించిన వారు చాలామంది ఉన్నారు. రాజకీయాల్లో యువతకు అవకాశం ఇవ్వాలనే ఆలోచన సరైనదేనని ఈ నాయకులు నిరూపించి మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటి తొలి అడుగులో తామేమిటో నిరూపించుకున్నారు. యువకులు ఇలా సత్తా చాటడంతో వారిని నమ్మిన అగ్రనాయకులు కూడా సంతృప్తిగా ఉన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష

**ప్రజావినికిడి,(నాగోల్):** మల్కాజిగిరి సిటీ కమిషనరేట్, నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధి లో 2021 సం:లో నమోదైన పోక్సో కేసులో ఈ తీర్పు వెలువడింది. నాగోల్ లోని బీరప్ప టెంపుల్ జైపూరీ కాలనీకి చెందిన పశువుల అంకిత్ (23) అనే వ్యక్తి మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించిన ఘటన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేసును విచారించిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట్రాక్ కోర్టు పూర్తి ఆధారాలను పరిశీలించి నిందితుడికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అదనంగా రూ.10 వేల జరిమానా విధిస్తూ, బాధితురాలికి రూ.1 లక్ష పరిహారం చెల్లించాలని ఆదేశించింది.ఈ మేరకు శుక్రవారం న్యాయమూర్తి పద్మావతి తీర్పు వెల్లడించారు. పిల్లలపై లైంగిక వేధింపుల కేసుల్లో కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.



# బీఆర్ఎస్ నాయకులకు మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలలో 2వ వార్డు నుండి చెట్ల నర్సింహులు 18వ వార్డు నుండి ప్రేమలత యుగేందర్,28వ వార్డు జూపల్లి శంకర్ లు బీఆర్ఎస్ నుండి పోటీ చేసి అధికార కాంగ్రెస్ పార్టీ నుండి ఎదురైనా అనేక వత్తిడులను ఎదుర్కొని స్వల్ప తేడాతో ఓడిన నాయకులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ వారి



నివాసానికి వెళ్లి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,పోమాల్ పల్లి సర్పంచ్ భూపాల్ రెడ్డి మాజీ ఎంపిటిసి భీష్వ రామక్రిష్ణ దినేష్ సాగర్ తదితరులు



# అత్యధికం.. అతి స్వల్పం.. రెండు కాంగ్రెస్ లోనే.

## భారీ మెజారిటీతో నెగ్గిన అందెమోహన్..

## అతి స్వల్ప మెజారిటీతో బయటపడ్డ పెంటయ్య..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** హోరాహోరీగా జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డుల వారీగా అత్యధిక మెజారిటీని,అతి స్వల్ప మెజారిటీని రెండింటినీ కాంగ్రెస్ పార్టీ అందుకుంది. 14 వ వార్డు నుంచి పోటీ చేసిన యువ నాయకుడు అందెమోహన్ అత్యధికంగా 767 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించగా,25వ వార్డు నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి పెంటయ్య కేవలం ఎనిమిది ఓట్ల తేడాతో బయటపడ్డాడు.



# ముస్లిం బాహియో ఔర్ బెహనో.. ముబారక్..

## కాంగ్రెస్ లో అత్యధికంగా ముస్లిం మహిళలకు అవకాశం..

### గెలిచి సత్తా చాటిన ముస్లిం ఆడపడుచులు.. బిఆర్ఎస్ లో ఇద్దరు ముస్లిం కౌన్సిలర్స్..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
కాంగ్రెస్ పార్టీలో మైనార్టీ ప్రాధాన్యత లెక్కలో అవకాశం పొందిన ముస్లిం మహిళలు ఈ ఎన్నికల్లో సత్తా చాటి ఘనవిజయాలను అందుకున్నారు. తమ మీద పార్టీ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి విజయాలను సాధించారు.13వ వార్డులో రిజ్వానా బేగం కాంగ్రెస్ తరపున పోటీ చేసి 152 ఓట్లతో విజయాన్ని సాధించారు.ఆమె కుటుంబ సభ్యులు ముబారక్, మసూద్, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు ఆమె విజయం కోసం కృషి చేశారు.ఇక 15వ వార్డు నుంచి పోటీపడ్డ మరియంబేగం భర్త సయ్యద్ సాధిక్ సహకారంతో కాంగ్రెస్ ఖాతాలో మరో విజయాన్ని చేర్చింది.176 ఓట్ల మెజారిటీతో ఈమె విజయం ఖాయమైంది. ఈమెకు ప్రత్యర్థి మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ సతీమణి మహేశ్వరి కావడం గమనార్హం. అదేవిధంగా 17వ వార్డులో సర్వర్ పాషా సతీమణి నజియా బేగం ఘన విజయాన్ని అందుకున్నారు. 19వ వార్డులో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన ఆ పార్టీ నాయకుడు అడ్డు తల్లి గారైన ఆరిఫా బేగం విజయం సాధించడం విశేషం.ఇక ఫస్ట్ వార్డు నుండి మరో ముస్లిం నాయకుడు గౌస్ జానీ కూడా భారీ విజయం సాధించారు.అలా ముగ్గురు కాంగ్రెస్ మహిళలు,ఒక బీఆర్ఎస్ మహిళ, ఒక ముస్లిం నాయకుడు విజయాన్ని సాధించి భేష్ అనిపించారు.

## అందె మోహనుడికి అన్నీ కలిసి వచ్చాయి..

### కట్ చేస్తే భారీ విజయం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మంత్రి దామోదర రాజనర్సింహ ప్రచారం.. తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రచారం..ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి ల ఇంటింటి ప్రచారం.. ఇలా అన్నీ కలిసి రావడంతో కట్ చేస్తే అన్ని వార్డుల అభ్యర్థుల కన్నా అత్యధికంగా 767 ఓట్ల మెజారిటీ సాధించి అందె మోహన్ అగ్ర పథాన నిలిచాడు.. భారీ మెజారిటీతో ఈ యువనేత గెలిచాడు. దీనితో ఉత్సాహం మిన్నంటిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, యువకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.

## సతి విజయం.. పతి పరాజయం..

### 28వ వార్డులో చేగూరు లక్ష్మీ ప్రసన్నను వరించిన విజయం..

### 9వ వార్డులో ఆమె భర్త వేణుకు భంగపాటు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
భార్యాభర్తలు ఇద్దరు కారును వెనకేసుకుని చెరో వార్డుకు వెళ్లారు.. ఒక వార్డులో భార్య,మరో వారిలో భర్త పోటీ చేశారు..కానీ భర్తకు భంగపాటు తప్పలేదు..భార్య మాత్రం ఘన విజయం సాధించింది.. పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన చేగూరు వేణుగోపాల్, ఆయన సతీమణి చేగురు లక్ష్మీ ప్రసన్న ఇద్దరు బీఆర్ఎస్ తరఫున రంగంలోకి దిగారు. భర్త వేణుగోపాల్ తొమ్మిదవ వార్డు నుంచి పోటీ చేయగా,భార్య లక్ష్మీ ప్రసన్న తమ సొంతవార్డు అయినా 28వ వార్డు నుంచి పోటీ చేసింది.9వ వార్డులో బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని హోరాహోరీగా పోరాటం చేయడంతో వేణు వెనుకబడ్డాడు. 28వ వార్డులో మాత్రం ఆయన సతీమణి లక్ష్మీప్రసన్న సొంతవార్డు కావడంతో దూసుకుపోయింది.496 ఓట్ల భారీ మెజారిటీతో ఆమె విజయం సాధించడం విశేషం..

## బ్యాట్ షాట్ కు కాంగ్రెస్, బీఆర్ఎస్ గల్లంతు..

### మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటిన ఒకే ఒక స్వతంత్ర అభ్యర్థి సుధీర్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
అటు అధికార పార్టీ కాంగ్రెస్.. ఇటు బలమైన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్..ఈ రెండు పార్టీలు ఒక్క బ్యాట్ షాట్ కు గల్లంతయ్యాయి. పట్టణంలోని ఎనిమిదవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా జేపీ, బీఆర్ఎస్ అభ్యర్థిగా భిక్షపతి రంగంలో ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ లో చేరిన సుధీర్ ఆ పార్టీ నుంచి టికెట్ ఆశించాడు.కానీ గత ఎన్నికల్లో ఓడిపోయిన భిక్షపతి అయితే పార్టీ మొగ్గు చూపింది.దీనితో స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగిన సుధీర్ గుర్తుగా వచ్చిన తన బ్యాట్ తో మ్యాజిక్ చేశాడు.అతని దెబ్బకు రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు గల్లంతయ్యారు. 76 ఓట్ల మెజారిటీతో సుధీర్ విజయం సాధించడం విశేషం.ఈ మున్సిపల్ ఎన్నికల్లో 28 వార్డుల్లో నెగ్గిన ఒకే ఒక స్వతంత్ర అభ్యర్థి సుధీర్ కావడం గమనార్హం..

## ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా సదస్సు

### ఎస్సి కార్పొరేషన్ కు 15 వేల కోట్ల నిధులు మంజూరు చేయాలి



**ప్రజావినికిడి, (ఎల్బీనగర్): ఫిబ్రవరి 14:**
ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా సదస్సు కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ద్యావని నరసింహ్మ ఆధ్వర్యంలో జిల్లా సదస్సును ఉప్పల్ భగాయత్ లో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ పాల్గొని ప్రసంగించారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ నిధులు కాళేశ్వరం ప్రాజెక్టుకు తరలించి ఎస్సీల కు కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం చేశారని తక్షణమే ఎస్సీ కార్పొరేషన్ కు 15 వేల కోట్ల నిధులు మంజూరు చేసి అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లీడ్ క్యాప్ భూములను లీజుల పేరుతో అన్యాక్రాంతం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని లీడ్ క్యాప్ భూములకు 10 వేల కోట్ల రూపాయలు కేటాయించి చెర్మన్ ను నియమించి మాదిగలకు జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా అసైన్డ్ భూములకు పట్టాలు చేసి అమ్ముకునే విధంగా చట్టం చేసి భూభారతి ద్వారా పట్టా పాస్ బుక్కులు మంజూరు చేయాలన్నారు.గత ప్రభుత్వంలో దళితులకు తీవ్ర నష్టం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అదే నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దళితుల పక్షాన ఏ ప్రభుత్వం ఆలోచన చేయడంలేదని కాబట్టి ప్రభుత్వం మెడలు వంచి పని చేసుకోవాలంటే గ్రామ స్థాయి నిర్మాణాలు చేసుకోవాలని జిల్లా నాయకులను కోరారు.అలాగే మార్చి 2న చలో కలక్టరేట్ కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గ మండల కమిటీలు గ్రామ కమిటీలు పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి జీడీ నరసింహ,రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు బొలం జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద జయన్న,గోపి మధు,బాసుపల్లి యాదయ్య,గడ్డమీది గణేష్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు గద్దల రవికుమార్,సంగపాక యేసోఫ్,రాష్ట్ర నాయకురాలు రమణమ్మ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,ముత్యాల విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శులు రామస్వామి, జలందర్ మొండికత్తి ఎల్లన్న జిల్లా ఉపాధ్యక్షుడు అంజన్న,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముగంటి సంపంత్,జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల వెంకన్న,జిల్లా కార్యధర్శులు లక్ష్మయ్య ,కొమ్ము బాబు,రావిరాల రవికుమార్,ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు పంతం ఉపేందర్,జిల్లా ముత్యాలు, విష్ణువర్ధన్,కొమ్ము శ్రీను,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంబరాల రాంబాబులు..

### అరెరే..అలా జరిగింది..!

### బిఆర్ఎస్ గెలిస్తే కాంగ్రెస్ సంబరాలు..

### వినడంలో పొరపాటు..

### అందుకే ఆ హడావుడి..

### గందరగోళం సృష్టించిన 1వ వార్డు ఫలితం..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ ఒకటో వార్డు ఫలితం విషయంలో గందరగోళం జరిగింది. ఆ వార్డులో బిఆర్ఎస్ గెలిస్తే ముందుగా కాంగ్రెస్ గెలిచిందని సంబరపడి సంబరాలు జరుపుకున్నారు. చివరికి విషయం తెలుసుకొని అరెరే గెలిచింది తాము కాదు బిఆర్ఎస్ నాయకుడు అని కన్నీరు మునీరుగా విలపించారు.షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల సందర్భంగా ఈ సంఘటన చోటుచేసుకుంది. ఫస్ట్ వార్డ్ లో కాంగ్రెస్ టీఆర్ఎస్ ఎమ్మెల్యే పార్టీలు పోటీ చేశాయి. అయితే మూడు పార్టీల మధ్య బాగా పోటీ ఉంటుందని అందరూ భావించారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ మధ్య పోటీ జరిగింది.అయితే మొత్తం ముస్లిం మైనారిటీలు అత్యధిక ప్రభావితం చేసే ఈ ప్రాంతంలో అందరూ మైనార్టీ నాయకులే పోటీ చేశారు.ముస్లిం సమాజం ప్రభావితం గల ఈ ప్రాంతంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ గెలుపుపై ఆశలు పెట్టుకున్నాయి. అయితే ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మొట్టమొదట ఐదవ వార్డు అభ్యర్థి మొదట గెలిచినట్లు చెప్పారు. “ఫస్ట్ ఫలితం వచ్చింది“ అనగానే కాంగ్రెస్ అభ్యర్థి ఇర్ఫాన్ అనుకొని అందరూ హడావిడి చేశారు. ఇర్ఫాన్ గెలిచాడు అనుకుని విక్టరీ చూపించగానే మీడియా క్లిక్ మనిపించింది. సోషల్ మీడియా అవుతుందా సోషల్ మీడియాలో కూడా ఇర్ఫాన్ గెలిచినట్టు ప్రకటించారు. అయినా అనుమానంతో క్వశ్చన్ మార్క్ పెట్టి గెలుపు అని రాయడం జరిగింది. అయినప్పటికీ ఇర్ఫాన్ గెలిచాడు అని భావించిన బయట జనం టపాసులు కాల్చి రంగులు చల్లుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నృత్యాలు చేశారు. చివరికి ఇంకా కౌంటింగ్ జరగలేదు జరుగుతోంది అప్పుడే ఎందుకు సంబరాలు అని మరికొందరు వాకప్ చేసి చెప్పడంతో అంతా నిశ్శబ్దం అయింది.చివరికి విజయం టిఆర్ఎస్ అభ్యర్థి గౌస్ జానీని వరించింది.గౌస్ జానీ కౌంటింగ్ కేంద్రం వద్ద ఇంకా ఫలితమే రాలేదు అప్పుడే సంబరాలు ఏంటి అంటూ వాపోయాడు. ఇలా చేయొద్దని గౌస్ జానీ మీడియాను వేడుకున్నారు. తానే గెలిచానని పేర్కొన్నారు. అలా జరిగింది.. ఇర్ఫాన్ ఓటమిన్ జీర్ణించుకోలేక చాలామంది కండతడి పెట్టారు. ఇలా జరిగింది ఏంటి అని విచారపడ్డారు. సంబరాల రాంబాబులు చేసిన ఈ హడావిడికి పాపం హృదయ భారం మిగిలింది..

## అందే మోహన్ కు మున్సిపల్ చైర్మన్ పదవికి అవకాశం కల్పించాలి..

### షాద్ నగర్ యూత్ ప్రెసిడెంట్ పులిమామిడి రాజేష్ గౌడ్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ చైర్మన్ పదవికి యువ నాయకుడు అందే మోహన్ కే ఇవ్వాలని షాద్ నగర్ పట్టణ యూత్ అధ్యక్షుడు పులిమామిడి రాజేష్ గౌడ్ కోరారు.షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక సీట్లను గెలుచుకొని కాంగ్రెస్ మునిసిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు చైర్మన్ ను ఎన్నుకోవాల్సి ఉంటుంది.షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ లో యువ నాయకుడు అందేమోహన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎమ్మెల్యే శంకర్ వెంబడి అనునిత్యం ఉంటూ ఏ కార్యక్రమాలు జరిగినా యువకులను భారీ మొత్తంలో చేర్చడంలో ముఖ్య భూమిక పాత్ర పోషిస్తూ కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నాడు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో 15 మంది గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులో నుండి అత్యధిక మెజార్టీతో యువ నాయకుడు అందేమోహన్ సంచలనం సృష్టిస్తూ విజయం సాధించారు. మున్సిపల్ చైర్మన్ పదవి యువకులకే ఇవ్వాలని భారీ ఎత్తున యువకులు, పట్టణ నాయకులు మొగ్గ చెబుతున్నారు. మరి పార్టీ అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుంది అనేది తేలాల్సి ఉంది..

# ఓట్లు వేయలేదని రోడ్డు బంద్

**రాత్రికి రాత్రే గోడ పలకలు కట్టిన వైనం - చటాన్ పల్లిలో కక్ష సాధింపు చర్యలు**

**ఓటు వేయలేదని దాడులు, దౌర్జన్యాలు చేశారని ఆవేదన**

**షాద్ నగర్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పంచాయతీ**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఎన్నికల్లో గెలుపు ఓటమి సహజం.. గెలిస్తే ఆనందించాలి ఓడితే ఆస్వాదించాలి.. ఒక ఓటమి నుండి పాఠం నేర్చుకుని భవిష్యత్తులో ముందుకు సాగాలి.అయితే ఎన్నికల్లో ఓటమిపాలు అయ్యామనీ,తమ ఓటమికి ఫలానా వాళ్లు కారణమని మనసులో కక్షలు పెంచుకొని కార్పన్యాలతో రగిలి సమాజంలో అభాష్పాలు కావడం అంత మంచిది కాదు. ఇప్పుడు ఈ ఉపోద్ఘాతం అవసరం లేదు కానీ షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో నిన్న ఫలితాలు వచ్చిన సంగతి విధితమే అయితే నాలుగో వార్డులో కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలైంది అదేవిధంగా భారత రాష్ట్ర సమితి అభ్యర్థి చల్ల శ్రీవాణి పాండురంగారెడ్డి గెలిచారు.అయితే ఇక్కడ ఓటమిపాలైన మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి తల్లి విషయంలో ఓట్లు వేయలేదు అన్న నెపంతో సబ్బులోళ్ళ కాలనీలకు వెళ్లే రహదారిని బంద్ చేసి రాత్రికి రాత్రే గోడ నిర్మాణం చేపట్టారని బాధితులు రాజేష్ తదితరులు మీడియాకు ఫోన్ చేశారు.అయితే నిన్న సాయంత్రం తమపై దాడులు దౌర్జన్యాలు కూడా జరిగాయని ఓటమికి తమకు ఏమి సంబంధమని వారు వాపోయారు. మనుషులు నడిచే మార్గాన్ని బంద్ చేసి ఎన్నికల రాజకీయ కక్షలను రేపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎవరికి స్వేచ్ఛ ఉంటే వారికి ఓట్లు వేస్తారని అనవసరంగా తమను నడిచే దారిని మూసివేసి ఇలా దౌర్జన్యాలకు పాల్పడడం సమంజసం కాదని న్యాయం కోసం తమ రక్షణ కోసం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించామని తెలిపారు.ఈ విషయమై సిఐ విజయ్ కుమార్ ను వివరణ కోరగా ఫిర్యాదు వచ్చిన విషయం వాదిస్తామని అయితే మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకొని రహదారిని తెరిపిస్తారని సిఐ తెలిపారు.

# కసాబ్ కో.. సహీ ఇసాబ్..

## ఆరెకటికలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ న్యాయం

**గెలిచి చూపించిన జమాల్ పూర్ సంతోషి బాయి, కలంకార్ దిలీప్ కుమార్**

**ఆరెకటికలకు అందరికీ కౌన్సిలర్ అవకాశం రికార్డు**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

పేరుకే బీసీలైనా కొన్ని కులాలకు రాజకీయ అవకాశాలు రావడం చాలా అరుదు.. ఎందుకంటే కొన్ని కులాల ఆధిపత్యం వీరికి అడ్డుగోడగా నిలుస్తుంది.కానీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బీసీలలో అణగారిన కులాలకు ప్రాధాన్యం ఇస్తూ వారిని ముందుకు నడిపించడంలో ముందున్నాడు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇద్దరు ఆరెకటికలకు అవకాశం ఇవ్వడం.. పట్టణంలోని 18వ వార్డు నుంచి జమాల్ పూర్ చందు సతీమణి జమాల్ పూర్ సంతోషిబాయికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అవకాశం ఇచ్చారు.కొత్త వాళ్లే అయినప్పటికీ ప్రత్యర్థి, రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న యుగంధర్ సతీమణి ప్రేమలత పై ఘన విజయం సాధించింది.ఆమె భర్త చందు పూర్తిస్థాయిలో సహకరించడంతో వార్డులో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. దీనికి తోడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా ఇంటింటి ప్రచారం చేయడంతో కొత్తవాళ్లు అయినప్పటికీ అనుభవం ఉన్న ప్రత్యర్థి పై తేలికగా విజయం సాధించారు. అరె కటికలను సమాజంలో తక్కువ చేసి చూసే ఈ లోకంలో గెలవకుండా నిరోధించే ఈ సమాజంలో అతని నమ్మి అతని రాజకీయ స్ఫూర్తిగా విలువలు ఇచ్చి



సంతోషమైన గెలిపించడం రికార్డు.ఎమ్మెల్యే శంకర్ ఎంత పెద్ద మనసుతో టికెట్ ఇచ్చి గెలిపించుకోవడం విశేషం.చందు సతీమణిని గెలవకుండా ఎవరిని ఆటంకాలు సృష్టించిన తప్పుడు ప్రచారాలు చేసిన చివరకు న్యాయమే గెలిచింది.

### హ్యాట్రాఫ్ దిలీప్..

యువ నాయకుడిగా తెలంగాణ పోరాటంతో తన ప్రస్థానాన్ని ప్రారంభించాడు. యువతను ఏకం చేసి తెలంగాణ సాధన కోసం కృషి చేశారు.కానీ ఉన్న పార్టీలో సరైన గౌరవం లభించలేదు. ఉద్యమకారులకు అందాల్సిన గౌరవం అందలేదు. దీనితో ఆ పార్టీని వీడి కాంగ్రెస్ వైపు అడుగులు వేశాడు.ప్రస్తుతం అనుకున్న లక్ష్యం చేరాడు.అతనే కలంకార్ దిలీప్ కుమార్.కాంగ్రెస్ పార్టీలో యువకుడిగా సేవలు అందించిన ఈ ఆరెకటిక నాయకుడిని, ఉద్యమకారుడిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గుర్తించారు.గత పాలకులు ఊడిగం చేయించుకుని రోడ్డున పడేశారు. ఉద్యమకారుని రాజకీయంగా అనుగదొక్కారు. కానీ శంకర్ అవకాశం ఇచ్చి ఈరోజు కౌన్సిలర్ చేశాడు.ఉద్యమకారుని గుర్తించడమే కాకుండా ఒక అవకాశాన్ని ఇచ్చారు. పట్టణంలోని 12వ వార్డు నుంచి పోటీచేసిన కలంకార్ దిలీప్ కుమార్ ప్రత్యర్థి పై 114 ఓట్ల మెజార్టీతో విజయాన్ని సాధించాడు.ఈ ఇద్దరు అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో తాను నమ్మిన వారు విజయం సాధించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నుంచి సంతృప్తి వ్యక్తం అవుతుంది. అణగారిన కులాల వారికి అవకాశం ఇచ్చి తాను తప్పు చేయలేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరోసారి నిరూపించారు.

# కొండంత రాగం.. చివరకు..

**ఉన్నాయా.. అసలున్నాయా..**

**ఈ పార్టీలకు అసలు ఏమైంది..**

**ఎన్నికల సమయంలోనే హడావిడి..**

**ప్రజాక్షేత్రంలో కనిపించని ఇమేజ్..**

**ఎన్నికల్లో తేలిపోతున్న అభ్యర్థులు..**

**మున్సిపాలిటీ ఎన్నికల్లోను ఇదే తంతు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

ఎక్కడ ఏ ఆందోళన జరిగినా గళం విప్పుతామంటారుప్రభుత్వాలను తిట్టడంలో ముందుంటారు.. కానీ ఎన్నికల సమయం వచ్చేసరికి మాత్రం తేలిపోతుంటారు. దశాబ్దాలుగా అలంకారప్రాయంగా ఉన్న కొన్ని పార్టీల పరిస్థితి ఇది.తాజాగా మున్సిపాలిటీ ఎన్నికల్లోను ఈ పార్టీల బలహీనతలు మరోసారి బయటపడ్డాయి. ఒకసారి వివరాల్లోకి వెళితే..

### మేమున్నామనీ.

ఎప్పుడు ఎన్నికలు జరిగినా తాము బరిలో ఉన్నామని నిరూపించుకునేందుకు ముందుకు వచ్చే పార్టీలు కొన్ని ఉన్నాయి. అందులో సిపిఎం, బీఎస్పీ,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఇలాంటి పార్టీలు కొన్ని ఉన్నాయి.ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామంటూ వీళ్ళు ప్రకటిస్తున్నప్పటికీ ఆ పోరాటాలు ఎక్కడా కనిపించడం లేదు. ఎన్నికల సమయంలో మాత్రం హడావిడిగా వచ్చి బరిలో నిలబడి తమ బలం చాటుకుని ప్రయత్నం చేస్తుంటారు.కానీ ప్రయత్నం చేసిన ప్రతిసారి తేలిపోవడం వీళ్ళ వంతు అవుతుంది.దీనికి కారణం నిరంతరం ప్రజాక్షేత్రంలో లేకపోవడమే. కాంగ్రెస్, బీఆర్ఎస్,బిజెపి లాంటి పార్టీలు ఎప్పుడు ప్రజల్లో ఉండి ప్రజల్లో ఆ పార్టీలకు మాత్రమే గుర్తింపు ఉంది. కానీ ఎన్నికల పండుగ ఒక మాత్రం వచ్చి ఆ తర్వాత తాపీగా నిద్రపోయే ఈ నాయకులకు భవిష్యత్తు ఆశించడం కష్టమే. ఇప్పటికైనా మార్పు రావాలంటే ఏ పార్టీలు జనంలోకి రావాల్సిందే..

### ఇటు చూడండి..

తాజా మున్సిపాలిటీ ఎన్నికలనే తీసుకుంటే పట్టణంలోని 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి రిజ్వానా బేగం 152 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించింది. ఇక్కడ సిపిఎం తరపున పోటీ చేసిన జరీనా బేగంకు కేవలం 10 ఓట్లు మాత్రమే వచ్చాయి.17వ వార్డులో నాజియా బేగంతో బీఎస్పీ అభ్యర్థిగా పోటీపడిన సుగుణ కేవలం మూడు ఓట్లకు పరిమితమైంది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరఫున పోటీలో నిలిచిన రాజ్ కుమార్ 100 ఓట్లకు పైగా సాధించినప్పటికీ అది అతని వ్యక్తిగత ఇమేజ్ తప్ప..ఆ ఓట్లతో ఆ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. ఎంత విచిత్రం అంటే కొన్నిచోట్ల స్వతంత్ర అభ్యర్థులు సాధించిన ఓట్లు కూడా ఈ పార్టీలకు రావడం లేదు. భవిష్యత్తులో ఈ పరిస్థితి పోవాలంటే ఈ పార్టీలు జనంలోకి రావాలి.. జనాలను ఆకట్టుకోవాలి.. లేదంటే ఎప్పటికీ ఇంతే..కొండంత రాగం చివరికి.. ఇది అందరికీ తెలిసిన తంతే..

# బిజెపికి షాక్..

**బిజెపి పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ రాజీనామా**

**రాజీనామాను ఆమోదించిన బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజ భూపాల్ గౌడ్**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

మున్సిపల్ ఎన్నికల జుట్టు రగులుతుంది. బిజెపి నియోజకవర్గ నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ అమ్మనా బూతులు తిట్టిన హరి భూషణ్ పటేల్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన రాజీనామాలు జిల్లా అధ్యక్షుడు ఆమోదించారు. బిజెపి రాజకీయాల్లో సంచలంగా మారిన హరి భూషణ్ పటేల్ వ్యవహారం ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్ గా మిగిలింది.బిజెపి షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్ తన రాజీనామా పత్రాన్ని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ కు రాజీనామా పత్రాలు అందించగా దాని ఆమోదించినట్లు జిల్లా అధ్యక్షులు ఒక ప్రకటన తెలియజేసినారు. ప్రస్తుతం బిజెపి నాయకత్వం హరి భూషణ్ పటేల్ రాజీనామాతో డైలమాలో పడింది..



# దేశం కోసం ధర్మం కోసం ఓకే..మరి మనకోసం..?

**షాద్ నగర్ బిజెపిలో రాజుకున్న నిప్పు..**

**బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ రాజీనామాతో కలకలం..**

**నాయకుల స్వార్థం తప్ప కార్యకర్తలకు ఒరిగిందేమీ లేదన్న సంకేతాలు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

దేశం కోసం ధర్మం కోసం అంటూ భారతీయ జనతా పార్టీలో గొప్ప నినాదం ఇప్పుడు మరో ప్రశ్నను లేవనెత్తుతోంది. దేశం కోసం ధర్మం కోసమే కాదు మనకోసం కూడా కృషి చేయకపోతే ఇవన్నీ ఎక్కడ ఉంటాయని ప్రశ్నిస్తున్నారు సామాన్య బిజెపి కార్యకర్తలు. తన కుమారిన ధర్మం లేదన్న విషయం కూడా తెలియదా అని ఇప్పుడు నిలదీస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సాక్షాత్తు షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు కొరముని హరి భూషణ్ పటేల్ తీసుకున్న సంచలన నిర్ణయంతో ఆ పార్టీ డిఫెన్స్ లో పడింది. పార్టీ అగ్రనాయకత్వాన్ని నిలదీస్తూ నిందిస్తూ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి కూడా విదితమే. తాజాగా హరి భూషణ్ పటేల్ మాదిరి కొంతమంది తమ గలాన్ని వినిపిస్తున్నారు. గెలిచే అవకాశం ఉన్న వార్డులను కూడా వివా పరమైన లోపాలు చేజార్చుకునేలా చేశాయన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో 9వ వార్డు కౌన్సిలర్ గా అశోక్ బిజెపి నుండి గెలుపొందారు. 24వ వార్డులో మరో యువ నాయకుడు వంశీకృష్ణ తల్లి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయింది. అదేవిధంగా పట్టణ అధ్యక్షుడు హరి




భూషణ్ పటేల్ సతీమణి భాగ్యలక్ష్మి కూడా ఓడిపోయింది. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో టికెట్ కోసం లేదా ఇతర పదవుల కోసం పోటీపడే నాయకులు కనీసం కౌన్సిలర్లను గెలిపించుకోలేని నిస్సాహిస్థితిలో ఉండడం ఏమిటని ఇప్పుడు సామాన్య కార్యకర్తలు ప్రశ్నిస్తూ ఉండడంతో భారతీయ జనతా పార్టీ అతలాకుతులమవుతుంది.పార్టీ నాయకుల సహకారం ఎంతవరకు ఉంది విశ్లేషకులు అభిప్రాయం ప్రకారం అనేక వార్డుల్లో పార్టీ నుండి సమగ్ర మద్దతు కనిపించలేదని చెబుతున్నారు. ప్రముఖ నేతలను ప్రచారానికి తీసుకురావడంలో పరిమితి ఉండగా కేవలం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ర్యాలీతోనే ప్రచారం ముగిసిందని నియోజకవర్గ స్థాయి పెద్దలు కనీసం గంట సేపు కూడా కేటాయించలేదన్న విమర్శలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. ప్రధానంగా తొమ్మిదో వార్డును గెలవాలని ఆలోచనతో ఫోకస్ పెట్టిందని అంటున్నారు 9వ వార్డు కచ్చితంగా గెలుస్తుందని అంచనా తో ఇతర వార్డులపై ముఖ్యంగా 24 వ వార్డుపై తగినంత శ్రద్ధ చూపలేదని విమర్శలు కూడా ఇప్పుడు వినిపిస్తున్నాయి. వన్ మ్యాన్ షో గా యువ నాయకుడు వంశీకృష్ణ తన తల్లి గెలుపు కోసం కాళ్లకు బలపం కట్టుకొని పోరాడాడు.నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించాడు. కాకలు తీరిన కాంగ్రెస్ యోధుడు మాజీ మున్సిపల్ చైర్మన్ అంగనూరు విశ్వం సతీమణి మాజీ సర్పంచ్ మాజీ కౌన్సిలర్ విశాలను ముప్పు తిప్పలు పెట్టించి మూడు చెరువుల నీళ్లు తాగించి కేవలం 40 ఓట్ల తేడాతో కూటమిపాలయ్యారు. చావు తప్పి కన్నులతో పోయినట్టు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం విశ్వంకు కూడా అవమానకరంగానే ఉందనీ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు. ఇలాంటి సమయంలో గల్లి గల్లి తిరిగి ప్రచారం చేయాల్సిన బిజెపి బడా నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలు తప్ప ఇతర నాయకుల కార్యకర్తల అవసరాలు పట్టవని వాపోతున్నారు. బిజెపి నాలుగు సీట్లు గెలవాలని కృతనిచ్చేయంతో సమన్వయంగా పనిచేసే ఉంటే ఫలితం వేరేలా ఉండేది నా అభిప్రాయం వినిపిస్తుంది.గెలిచే అవకాశమున్న సీతపై సమగ్ర దుస్థితి సాధించలేకపోవడం వల్లే 24వ వార్డులో జస్ట్ మిస్ అయింది.ఈ ఫలితాలు పార్టీకి పాటంగా మారాలన్న సూచనలు సామాన్య కార్యకర్తలు నుండి వినిపిస్తున్నాయి. షాద్ నగర్ లో అసెంబ్లీ ఎన్నికల సమయం పార్లమెంటు ఎన్నికల సమయంలో ముగ్గురు నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి అందే బాబయ్య పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి లాంటి నాయకులు కనిపిస్తారని ఆ తర్వాత ఎవరు కార్యకర్తల ప్రయోజనాలను పట్టించుకోరని ఇప్పుడు భాజాప్త బిజెపి నాయకులు చెప్తున్నారు. ఇప్పుడు తిరుగుబాటు మొదలైంది. బిజెపిలో ఉన్న అతిపెద్ద మంది కూడా పార్టీ వేయడానికి సిద్ధంగా ఉంటున్నారు.ఇది ప్రస్తుత సమాచారం మరింత సమాచారం త్వరలోనే మీ ముందుకు..

# షాద్ నగర్ లో కట్టప్ప..!?



**వెన్నుపోట్లు పొడిచింది ఎలా..?**

**మున్సిపల్ ఎన్నికల్లో కట్టప్ప పాత్ర పై దుమ్మెత్తి పోస్తున్న వర్గాలు..**

**ఆ పార్టీలో కట్టప్ప పై చర్చ..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

రాజకీయాల్లో వెన్నుపోటు మోసాలు సర్వసాధారణమే. కానీ ఈ రీతిలో వెన్నుపోట్లకు తిరతీయడం ఎక్కడ చూడలేదని రేపు తమకు టైం వస్తుందని తాము కూడా వెన్నుపోట్లు పొడవడానికి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని పలువురు అంటున్నారు. షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో కొంతమంది ముఖ్య నాయకుల ఓటమిపై కట్టప్ప పాత్ర ఉంది అంటూ కొందరు బాధితులు అంటున్నారు.తన వారిని గెలిపించుకోవడం ధర్మమే కానీ తన పార్టీ కాని వారిని కూడా టార్గెట్ చేసి ఓడించడం ఒక పద్ధతి అయితే సొంత పార్టీలో తనకు గిట్టని వారిని కూడా ఓడించేందుకు ఆర్థిక సహకారం ఎలక్షన్ ఫండ్ సమకూర్చిన కట్టప్పపై ప్రస్తుతం చర్చ కొనసాగుతోంది. ఎవరు కట్టప్ప ఏమిటా కట్టప్ప చరిత్ర తెలుసుకునే ముందు ఎన్నికల్లో కొందరి ఓటమికి కొందరికి గెలుపుకు పరోక్ష కారణంగా కట్టప్ప నిలిచాడని బాధితులు అంటున్నారు. తమ టార్గెట్ ఫినిష్ చేసుకునేందుకు ఎవరెవరిని ఓడించాలి ఎవరెవరిని బరిలోదించాలి ఎవరికి ఆర్థిక సహకారం అందించాలి అన్ని ఒక పద్ధతి ప్రకారం గోడ కట్టినట్టు అతి జాగ్రత్తగా జరిగిన నాటకీయ పరిణామాలు ఇప్పుడు తెరమీదకు వస్తున్నాయని సదరు పార్టీలో చర్చ మొదలైంది. ఓ వార్డులో ఎవరికి తెలియకుండా తన పార్టీ వ్యక్తి కాకుండా ఇతర పార్టీ వ్యక్తిని ప్రోత్సహించి తన టార్గెట్ రీచ్ కావడం కోసం ఫండ్ చేసినట్టు సమాచారం. అదేవిధంగా తన అనుచరులు తన కావలసినవారు అనే నిబంధన మరికొందరికి ఫండ్ చేసి పార్టీ అగ్ర నాయకులు అవునన్నా కాదన్న తన శైలి తాను వహించడం పట్ల సదర్ పార్టీలో చర్చనీయాంశమైంది.ఈ నేపథ్యంలో ఓ వార్డులో తన అనుచరుడికి ఫండింగ్ చేసిన కట్టప్ప అదే వార్డులో తన పార్టీకి చెందిన అభ్యర్థిని ఓడించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.ఎవరు కట్టప్ప ఏమిటి చరిత్ర ఇంకా ఎన్నికల్లో చాలా ఉంది.గత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జరిగిన పరిణామాలతో పార్టీకి అంటి ముట్టనట్లు నియోజకవర్గ దూరంగా ఉన్నా కట్టప్ప ఇప్పుడు మరో రూపంలో తన కావలసిన వారి కోసం తలవారిని తన పార్టీ రెబల్ ను సైతం గెలిపించుకునేందుకు ఫండింగ్ ఇచ్చారని సదరు పార్టీలో తలలు పట్టుకుంటున్నారు. అధిష్టానం వద్దన్నా పార్టీ పెద్దలు కాదన్న తన ఉనికిని కాపాడుకునేందుకు కరెక్ట్ కాదని మరికొందరంటున్నారు.

# శంకరుడి "చేతి"లో త్రిశూలం..

# కాంగ్రెస్ విష్ణు చక్రం..



### అన్నింటా అందెవేసిన చేయి అందె మోహన్.. - కాంగ్రెస్ పార్టీలో చురుకైన యువ రత్నం..

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతి వజ్రాయుధం.. -మున్సిపల్ చైర్మన్ గా గట్టెక్కేనా..?**

**కాంగ్రెస్ భవిష్యత్తు రాజకీయాలకు దిక్సూచి అందేమోహన్**

**షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ హవా కొనసాగాలంటే అందేమోహన్ కు పట్టం కట్టాల్సిందే..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రాజకీయాల్లో యువశక్తి ఎదిగితే ఎన్ని ప్రయోజనాలు ఉంటాయో ప్రతి ఒక్కరికి తెలుసు.. అలాంటి యువశక్తి శంకర్ చేతిలో త్రిశూలంలో కదం తొక్కితే.. అర్జునుడి చేతిలో బాణంలా దూసుకుపోతే.. విష్ణుమూర్తి చేతిలో చక్రంలా వేగాన్ని ప్రదర్శిస్తే..పార్టీకి జవసత్వాలు వస్తాయి.. అలాంటి యువ రక్తం ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో వేగంగా పావులు కదుపుతుంది. ఆ యువ రక్తం పేరు అందెమోహన్. కరుడుగట్టిన కాంగ్రెస్ వాది కుటుంబంలో నుండి పుట్టిన అందేమోహన్ యువనేతగా పార్టీలో అడుగుపెట్టి చురుకుదనంతో, ఉత్సాహంతో పార్టీకి వెన్నుముకల నిలుస్తు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కూడా అన్నింటా అండగా ఉంటూ అత్యంత సన్నిహితుడుగా ఎదుగుతున్నాడు. ఇంతింతై ఎదుగుతున్న ఈ యువనేత మున్సిపల్ ఎన్నికల్లో భారీ ధమకాతో గెలిచాడు. మున్సిపల్ చైర్మన్ రేస్ లో ఉన్న అందేమోహన్ గెలిచాక స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాదాలకు నమస్కారం చేసి ఆశీస్సులు పొందాడు. ఇప్పుడు శంకర్ ఆశీస్సులు అందేమోహన్ కు ఎంత మేరకు పనిచేస్తాయి పార్టీని పలోపేతం చేసే దిశగా అందేమోహన్ కు చైర్మన్ పీఠం దక్కుతుందా లేదా అన్నది పార్టీ వర్గాలకే తెలియాలి.ఓసారి పరిశీలిస్తే..



## నాటి మోహన్..

కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని కాలంలోనే పార్టీలోకి అడుగుపెట్టి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అన్ని రకాలుగా అండగా నిలిచి పార్టీలో తనదైన ముద్ర వేశాడు అందెమోహన్. పార్టీలోకి యువ కార్యకర్తలను, నాయకులను తీసుకువచ్చి యువ నాయకుడిగా అన్ని కార్యక్రమాలను ముందుండి నడిపించాడు.పెద్ద పెద్ద కార్యక్రమాలకు కార్లన్ని ఏర్పాటు చేయడం నుంచి, తమ ప్రియతమ నాయకుడు సెక్యూరిటీ వాహనాల దాకా ప్రతి అడుగు తానై ముఖ్యంగా చెప్పాలంటే శంకర్ కు సైరాన్ తానై బ్రదర్ నడిపించాడు. అసెంబ్లీ ఎన్నికల్లోను అంకితభావంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశాడు. నియోజకవర్గ నలుమూలల ఉన్న యువకులను ఏకం చేసి పార్టీ బలం పెంచడంలో అందెమోహన్ ది కీలకపాత్ర.
ప్రతి పక్షంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు అధికార పార్టీ చేతిలో ఎంతో నలిగిపోయాడు. అనేక కేసులు నిర్బంధాలు ఆర్థికంగా కష్టనష్టాలు ఎదుర్కొన్నాడు.
పట్టణంలో యువతను పోగుచేసి తన సామర్థ్యాన్ని చాటుకున్నాడు. కాంగ్రెస్ పార్టీకి జవసత్వంలా మారాడు.కాంగ్రెస్ పార్టీలో యువ నాయకుడిగా ముఖ్యపాత్ర పోషించి పట్టణంలో యువతను సమీకరించాడు. భవిష్యత్తు రాజకీయాల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఇలాంటి నాయకులను రాజకీయంగా అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ పార్టీకి లాభం జరగక తప్పదు.

## నేటి మోహన్..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అన్ని విధాలుగా అండగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి కార్యక్రమానికి భారీ ఎత్తున నేతలను, కార్యకర్తలను పోగుచేసి నియోజకవర్గంలో పార్టీ వైభవాన్ని, ప్రతిష్టను మరింత పెంచాడు.ఇక తాజాగా మున్సిపాలిటీ ఎన్నికల్లో అతన్ని పూర్తిస్థాయిలో నమ్మిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 14వ వార్డు నుంచి పోటీ చేసే అవకాశం కల్పించాడు. యువతను, మహిళలను తన వైపు తిప్పుకొని 28 వార్డులలో అత్యధిక మెజారిటీ తన వార్డు నుంచి వచ్చేలా కృషి చేశాడు.767 ఓట్ల మెజారిటీతో భారీ విజయని సాధించి మరోసారి తాను ఏమిటో నిరూపించుకున్నాడు.అందెమోహన్ రాజకీయ ప్రాబల్యాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు, అధిష్టానం కూడా నిశితంగా గమనిస్తుంది. భవిష్యత్తులో మంచి పదవుల ద్వారా ఉన్నత స్థానాన్ని అందుకునే అవకాశాలు ఈ యువ నాయకుడు అందెమోహన్ కు స్పష్టంగా ఉన్నాయి. అందమోహన్ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాడు కాబట్టి కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో సదరు సామాజిక వర్గం నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుంది..

## అఖిల భారత విద్యార్థి సమాఖ్య 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం



**ప్రజా వినికిడి, (హిమాయత్ నగర్):**
హిమాయత్ నగర్ లోని రాజ్ బహదూర్ హాల్ యందు అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ, రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 18,19, 20 తేదీలలో నిజామాబాదు పట్టణంలో జరగనున్నాయి. రాష్ట్రం నలుమూలల నుండి 750మంది విద్యార్థి ప్రతినిధులు పాల్గొననున్న ఈ మహాసభలను విజయవంతం చేయాలని పుట్ట లక్ష్మణ్ విద్యార్థి లోకానికి పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్,రాష్ట్ర నాయకులు చైతన్య యాదవ్, వంశీ వర్ధన్ రెడ్డి, పవన్,అనిల్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శి ఉదయ్,లెనిన్ నాయకులు అరుణ్,ఆకాష్, వెంకటేష్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కు 60వసంతాలు..




**ప్రజా వినికిడి, (హిమాయత్ నగర్)** ఎఐటియుసి అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుతో 60 వసంతాలు పూర్తి కావడం ఎంతో గర్వకారణమని ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు వి.యస్.బోస్ అన్నారు.ప్రభుత్వ గుర్తింపు డైమండ్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా హిమాయత్ నగర్ లో జరిగిన యూనియన్ రాష్ట్ర సమావేశంలో వి.యస్.బోస్ మాట్లాడుతూ, ప్రభుత్వ రంగంలో ఇంత సుదీర్ఘ కాలం పాటు గుర్తింపు పొందిన యూనియన్‌గా ఉండటం దేశంలోనే ప్రథమం అన్నారు.ఇటీవల కాలంలో కొందరు అధికారులు యూనియన్ నాయకులను మినహాయించకుండా బదిలీలు జరిపితే, రాష్ట్ర హైకోర్టు జోక్యం చేసుకొని వాటిని రద్దు చేసి, వారికి రక్షణ కల్పించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ప్రధాన కార్యదర్శి పి. ఇందిరా శ్రీలక్ష్మి మాట్లాడుతూ మహిళ నర్సింగ్ ఆర్డర్లీ లకు ఇస్తున్న అదనపు ఇంటి అద్దె అలవెన్స్ పురుషులకు కూడా చెల్లించాలని , టివివిపిలో క్యాడర్ స్ట్రెంథ్ సవరించేందుకై ఏర్పాటైన ఆడ్మినిస్ట్రేటీవ్ స్టాఫ్ కాలేజీ నివేదికను సవరించాలని, అలాగే అసిస్టెంట్ కమీషనర్ (నర్సింగ్) పోస్ట్ ను తక్షణం భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వి.వేణు కుమార్, సలహాదారు ఎం.సి.ఎస్.రాజు, కె.పరబ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు పి.నర్సయ్య, పి.స్వాతి, అమృత్‌రావు, వెంకట్రావు,కవిత, రాష్ట్ర కార్యదర్శులు యం.మధుసూదన్ రెడ్డి,పి.సరస్వతి, ఆర్.జగన్ మోహన్ రావు, పి.రామారావు, పి.కిషన్, కోశాధికారి కె. సుశీల నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు కొవ్వొత్తులతో ఘన నివాళి..

**ప్రజావినికి,(షాద్ నగర్ ):**
2019 ఫిబ్రవరి 14వ తేదీన పుల్వామా దాడిలో అమరులైన 40 మంది సిఆర్పిఎఫ్ వీర జవానుల త్యాగాలను స్మరిస్తూ శనివారం నాడు బిజెపి నగర కమిటీ సభ్యులు డాక్టర్ వై. రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వై. రాజ్ కుమార్ మాట్లాడుతూ పుల్వామా దాడిలో అమరులైన 40 మంది జవానుల త్యాగాలను స్మరిస్తూ కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగిందని అన్నారు. ఫిబ్రవరి 14 తేదీ అనేది పాకిస్తాన్ పిరికితనానికి గుర్తింపుగా బ్లాక్ డేగా ప్రతి భారతీయుడు పరిగణించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క భారతీయుడు వీరి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్,అర్బన్ రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చ మాజీ జనరల్ సెక్రెటరీ కాలం శెట్టి లయ,సీనియర్ నాయకులు చంద్రశేఖర్,యువ మోర్చా నాయకులు తరల్, హరిబాబు, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, రాహుల్ తదితరులు



పాల్గొన్నారు.2019 ఫిబ్రవరి 14వ తేదీన పుల్వామా దాడిలో అమరులైన 40 మంది సిఆర్పిఎఫ్ వీర జవానుల త్యాగాలను స్మరిస్తూ శనివారం నాడు బిజెపి నగర కమిటీ సభ్యులు డాక్టర్ వై.రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ వై. రాజ్ కుమార్ మాట్లాడుతూ, పుల్వామా దాడిలో అమరులైన 40 మంది జవానుల త్యాగాలను స్మరిస్తూ కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగిందని అన్నారు.ఫిబ్రవరి 14 తేదీ అనేది పాకిస్తాన్ పిరికితనానికి



గుర్తింపుగా బ్లాక్ డేగా ప్రతి భారతీయుడు పరిగణించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క భారతీయుడు వీరి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్, అర్బన్ రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చ మాజీ జనరల్ సెక్రెటరీ కాలం శెట్టి లయ, సీనియర్ నాయకులు చంద్రశేఖర్,యువ మోర్చా నాయకులు తరల్, హరిబాబు, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ మొక్కలపై అంతర్జాతీయ సదస్సు..

**ఔషధ మొక్కలు, సహజ ఉత్పత్తుల పరిశోధనలో నూతన ఆవిష్కరణలు**

**మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ఘనంగా ముగింపు**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
హైదరాబాద్ బేగంపేట్‌లోని హోటల్ ది ప్లాజాలో ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు "ఇన్నోవేషన్స్ ఇన్ మెడిసినల్ ప్లాంట్స్ అండ్ నేచురల్ ప్రోడక్ట్స్ రీసెర్చ్" అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా నిర్వహించబడిందితెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు,ఆరోగ్య వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ఆర్.బి.వి.ఆర్.ఆర్ మహిళా కళాశాల హైదరాబాద్, సోసైటీ ఫర్ కన్జర్వేషన్ అండ్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఆఫ్ మెడిసినల్ ప్లాంట్స్ న్యూఢిల్లీ, సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించాయి.సదస్సును ముఖ్య అతిథి ప్రొఫెసర్ జె. ప్రతాప్ రెడ్డి,వైస్ చాన్సలర్, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రారంభించి, సదస్సు సావనీర్‌ను ఆవిష్కరించారు. గౌరవ అతిథిగా డాక్టర్ ఎ. సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్,వైస్ చైర్‌పర్సన్ &



ఎండీ,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ గోవింద్ ప్రతాప్ రావు, అధ్యక్షుడు, ఎస్‌సీఆర్‌డీఎంపీ, న్యూఢిల్లీ,ఎన్. రాజేంద్ర కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు,ప్రిన్సిపల్ డాక్టర్ జె.అచ్యుత దేవి,డాక్టర్ ఎస్. రవికిరణ్ తదితరులు హాజరయ్యారు.
మొదటి రోజు కీనోట్ సెషన్, ప్లీనరీ సెషన్‌తో పాటు రెండు సాంకేతిక సెషన్లు నిర్వహించి,21 మౌఖిక ప్రజెంటేషన్లు,16 పోస్టర్ ప్రజెంటేషన్లు నిర్వహించారు. రెండో రోజు సమాంతర సాంకేతిక సెషన్లలో 53 మౌఖిక ప్రజెంటేషన్లు,16 పోస్టర్ ప్రజెంటేషన్లు నిర్వహించారు.మూడో రోజు సంప్రదాయ వనౌషధ వైద్యులతో "మెడిసినల్ ప్లాంట్స్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్" నిర్వహించారు. ప్రముఖ వక్తలుగా డాక్టర్ కె.నర్సింహ రెడ్డి (రిటైర్డ్ అదనపు డైరెక్టర్, ఆయుష్) డాక్టర్ సురేష్ జకోటియా (రిటైర్డ్ సీనియర్ మెడికల్ ఆఫీసర్, ఆయుష్) పాల్గొన్నారు.మొత్తంగా 13 అంతర్జాతీయ వక్తలు సహా దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు కలిపి 150 పరిశోధన పత్రాలు ప్రదర్శించారు. యువ పరిశోధకులకు ఔషధ మొక్కలు, సహజ ఉత్పత్తుల రంగంలో నూతన సాంకేతికతలపై అవగాహన కల్పించారు.వాలెడిక్టరీ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ కె.నర్సింహ రెడ్డి,అమెరికాలోని అలబామా ఎ &ఎం యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ శ్రీనివాస్ రావు మెంట్రెడ్డి ఉత్తమ వక్తలు,ఉత్తమ పత్ర ప్రదర్శకులకు పురస్కారాలు అందజేశారు.
ఈ సదస్సు ద్వారా కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం లభించిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.మూడు రోజుల ఈ అంతర్జాతీయ సదస్సులో 550 మందికి పైగా పాల్గొని ఘన విజయంగా నిలిపారు.

# ఘనంగా సదాశివేశ్వర ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్): ఫిబ్రవరి 14:** ఎల్బీనగర్ శివగంగ కాలనీలోని శ్రీశ్రీశ్రీ సదాశివేశ్వర ఆలయ 14 వ వార్షి క బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. బ్రహ్మోత్సవాల భాగంగా మొదటి రోజు ఆలయంలో విగ్నేశ్వర పూజ, స్వస్తివాచనం,ఋత్వికరణం,ధ్వజారో



హణం,ధ్వజ బలి,మంటప పూజలు సాయంత్రం అగ్ని ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం మహా న్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేకం అర్చనలు,సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి లింగోద్భ వ కాలం వరకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము,శ్రీ సదాశివేశ్వర పార్వతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుపుతున్నట్లు ఆలయ అధ్యక్షుడు లక్ష్మీ పతి గౌడ్ తెలిపారు.ప్రతి ఒక్కరు ఈ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.16 వ తేదీ సోమవారం పూర్ణా హుతి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంత్రం కాలనీ పురవీధుల గుండా పార్వతీ పరమేశ్వరుల ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిసున్న ట్లు తెలిపారు.ఈ వార్షిక బ్రహ్మోత్సవాలకు, కాలనీవాసులు భక్తులు పెద్ద సంఖ్యలో హాజ రై విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలోకమిటీ సభ్యులు సుబ్బారావు,మల్లేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,సుధాకర్ రెడ్డి,వీర స్వామి గౌడ్,వెంకట రాముడు,సురేష్ గౌడ్,నర్సింగ్ రావు,వృషబనాదం,సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.ద

# కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం..

## పంచాక్షరి మంత్రంతో మార్మోగిన కాలనీలు..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పట్టణంలోని హాజీపల్లి రోడ్డు విజయనగర్ కాలనీ శ్రీ వీరాంజనేయ సహస్ర లింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వంగ ఉమా శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. అర్చకులు మహదేవ్ బృందం కళ్యాణం చేయించారు.ఈ సందర్భంగా దేవాలయ ఆవరణతోపాటు వీధులన్నీ శివ నామస్మరణతో మారుమోగిపోయాయి.ఈ సందర్భంగా పల్లకి సేవ భక్తులచే నిర్వహించారు. విజయనగర్ కాలనీ,వెంకటరమణ కాలనీలోని విధుల లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు బాలగోపాల్, కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి,కోశాధికారి వెంకట్ రెడ్డి, బాలయ్య ,సోమేశ్,శ్రీనివాస్,కౌన్సిలర్ ప్యాట అశోక్,మల్చలం రాము,బాల రాజేష్,సురేందర్ గౌడ్,బలవంత్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమర వీర జవాన్లకు ఘనంగా నివాళులు

## నివాళులర్పించిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**అమరులైన వీర జవాన్లను స్మరించుకునే కార్యక్రమంలో భాగంగా పుల్వమా ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిలో అమరులైన వీరులకు షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో కుంగ్ ఫు విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ,వీర సైనికుల



త్యాగాన్ని ఈ దేశం మరువదని,ప్రతి ఒక్క భారతీయుడి కి మీ శౌర్యం, త్యాగం స్ఫూర్తి నిస్తుందని అన్నారు. పుల్వామా దాడిలో మరణించిన మన వీర సైనుకుల త్యాగాన్ని వెలకట్టలేమని,వారి త్యాగాన్ని స్మరించుకుందాం అని తెలిపారు.ఇందులో న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు పాల్గొని విరసైనికులకు నివాళులు అర్పించారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రను వక్రీకరిస్తే చూస్తూ ఊరుకోం..

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆఫీసు ముందు పెద్ద కటౌట్ ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఈటి నరసింహ మాట్లాడుతూ, దేశంలో వందల సంవత్సరాలుగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చేసిన యుద్ధ నైపుణ్యాల గురించి గెలిచిన రాజ్యాల గురించి తను నెలకొల్పిన సామ్రాజ్యాన్ని తప్పుదారి పట్టిస్తూ మనువాద శక్తులు శివాజీని ఒక మతానికి పరిమితం చేస్తూ మరొక మతానికి వ్యతిరేకంగా పోరాటం చేసినట్టు వక్రీకరిస్తున్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం శాశ్వతంగా మతాల మధ్యల విభజనలు సృష్టించి లబ్ధి పొందాలనుకునే శక్తుల కుట్రలను ఎదుర్కొంటూ వాస్తవ చరిత్రను ప్రజలకు వివరించటానికి అనేక




సంవత్సరాలుగా సిపిఐ పార్టీ కరపత్రాలు పుస్తకాలు వేస్తూ జయంతి ఉత్సవాలను అనేక రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నది. శివాజీ చేసినటువంటి రైతాంగ సంస్కరణల పైన మహిళల రక్షణ కోసం తీసుకున్న నిర్ణయాలు సైన్యంలో ప్రవేశపెట్టబడిన నూతన విధానాలపైన అదేవిధంగా శివాజీ శూద్రుడైన కారణంగా మహారాష్ట్ర బ్రాహ్మణ పురోహిత వర్గాలు పట్టాభిషేకానికి నిరాకరించడమే కాకుండా యుద్ధరంగంలో శివాజీ ఓడిపోవాలని వందలాదిమంది పురోహితులు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి చేసినటువంటి యజ్ఞ యాగాలను గురించి పుస్తకాన్ని రచించిన గోవింద్ పన్సారే ను అత్యంత దారుణంగా కాల్చి చంపడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ ఛాయాదేవి, జిల్లా కార్యదర్శి స్టాలిన్ సహాయ కార్యదర్శి కమతం యాదగిరి,ఏఐవై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర మోహన్ గౌడ్,నేర్లకంటి శ్రీకాంత్,పడాల నళిని,జిల్లా కౌన్సిల్ సభ్యులు మహమూద్, బాలకృష్ణ, చైతన్య, కళ్యాణ్, అనిల్, రాజమౌళి, బిక్షపతి,లెనిన్, సుశాంత్, అశ్విన్, భాను తదితరులు పాల్గొన్నారు.

# అశోకుడి వ్యూహం ఫలించింది.. కమలం వికసించింది..

## 9వ వార్డులో చక్రం తిప్పిన అశోక్ కుమార్ ప్యాట..

## భారతీయ జనతా పార్టీ గెలుపుకు బీజం వేసి చరిత్ర సృష్టించిన యువ నేత..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**స్థానిక రాజకీయాల్లో కష్టపడితే ఫలితం తప్పదనే విషయాన్ని మరోసారి నిరూపించారు బిజెపి యువనేత అశోక్.ఇటీవల జరిగినషాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయన, ప్రజల నమ్మకాన్ని ఓట్లుగా మలుచుకుని కాంగ్రెస్ అభ్యర్థిపై 199 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.ఈ గెలుపు కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా షాద్నగర్ రాజకీయాల్లో బిజెపి గెలుపుకు బీజం వేశారు.సామాన్య కుటుంబం నుంచి వచ్చిన అశోక్,ఊహ తెలిసిన నుంచే సామాజిక చైతన్యంతో ముందుకు సాగారు.విద్యార్థి దశలోనే అన్యాయాలపై పోరాడుతూ విద్యార్థి సంఘాల ద్వారా ఉద్యమాలు చేపట్టారు. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లో అడుగుపెట్టి, క్రమంగా బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చురుకైన కార్యకర్తగా ఎదిగారు.ఆయన చురుకుదనం, కృషిని గుర్తించిన పార్టీ నాయకత్వం యువత విభాగంలో రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించింది.గతంలో మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైనా నిరాశ చెందలేదు.ఆ ఓటమినే గుణపాఠంగా మార్చుకుని ప్రజల సమస్యలపై మరింత దృష్టి సారించారు.ప్రతి కాలనీలో పర్యటిస్తూ నీటి సమస్యలు,రోడ్లు, డ్రైనేజ్,సంక్షేమ పథకాల అమలు వంటి



అంశాలపై నిరంతరం పోరాటం చేశారు.ప్రజల మధ్యే ఉంటూ వారి నమ్మకాన్ని సంపాదించారు.ఈసారి ఎన్నికల్లో వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు సాగారు.ఇంటింటి ప్రచారం, యువతను సమీకరించడం, మహిళల మద్దతు పొందడం వంటి చర్యలు గెలుపుకు దోహదపడ్డాయి.ప్రచారానికి కేంద్ర మంత్రిగా ఉన్న జి.కిషన్ రెడ్డి స్వయంగా హాజరై అశోక్‌ను గెలిపించండి. అభివృద్ధి నా బాధ్యత అంటూ ప్రజలను ఆకట్టుకోవడం మరింత ఊపునిచ్చింది.ఇక స్థానికంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభావం ఉన్న వార్డులో గెలవడం అంత ఈజీ కాదని రాజకీయ వర్గాలు భావించాయి.కాంగ్రెస్ పార్టీ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేసినా అశోక్ ప్రజాభిమానాన్ని అధిగమించలేకపోయింది.కష్టం,



నిబద్ధత,ప్రజల మధ్య అనుబంధం ఉంటే విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని నిరూపించాడు.
చివరకు అశోక్ వ్యూహం ఫలించి కమలం వికసించింది.ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లో నిలబెట్టుకుంటా. ఇచ్చిన హామీల అమలే నా మొదటి లక్ష్యమని అశోక్ స్పష్టం చేశారు.అభివృద్ధే అజెండాగా ముందుకు సాగనున్నానని ఆయన పేర్కొన్నారు.

# రామేశ్వరం జాతరకు పటిష్ఠ బందోబస్తు..

**షాద్ నగర్ డీసీపీ శిరీష..**

**100 పోలీసు సిబ్బంది తో నిరంతరం పర్యవేక్షణ..**

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశాలు..**

**ఎసిపి లక్ష్మీనారాయణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో అతి పవిత్రమైన శ్రీ రామ లింగేశ్వర స్వామి రామేశ్వరం దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధి షాద్ నగర్ జోన్ డీసీపీ శిరీష తెలిపారు.మహా శివరాత్రి సందర్భంగా శనివారం షాద్ నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ నలుమూలల నుండి రామేశ్వరం శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనానికి వేల సంఖ్యలో భక్తులు వస్తారని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శన భాగ్యం కల్పించాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలెర్ట్ గా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎసిపి లక్ష్మీనారాయణ సిఐ విజయ కుమార్,ఎస్ఐలు ప్రణయ్ శివారెడ్డి ఏసైలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.






# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే వేదిక సైన్స్ ఫెయిర్

**ప్రజావినికిడి, (నాగోల్):ఫిబ్రవరి 14:** సైన్స్ ఫెయిర్ అనేది విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించే ఒక ముఖ్యమైన వేదిక అని ప్రముఖ సాయిల్ సైన్స్ సైంటిస్ట్ డా. దామోదర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా జైపూరి కాలనీ హనుమాన్ నగర్ లోని సిద్దార్థ మోడల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ,



ఇలాంటి కార్యక్రమాలు దేశ అభివృద్ధికి అవసరమైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ఆవిష్కర్తలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.కాబట్టి ప్రతి పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను ప్రోత్సహించడం అత్యంత అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్స్ అతిధులను, వీక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు




**ప్రజావినికిడి,(ఉప్పల్):ఫిబ్రవరి14:** విద్యార్థులలోను అన్ని రంగాలలో రాణింప చేయడమే మా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నారాయణగూడ జోన్ ఏజీఎం నూర్ మహమ్మద్ అలీ అన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ శిల్పారామం నందుగల ఓ ఫంక్షన్ హాల్ లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నారాయణగూడ జోన్ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ డాన్స్ మాస్టర్ యాష్ పాల్గొన్నారు.రాత్రి 10 గంటల వరకు జరిగిన ఈ వేడుకలలో విద్యార్థుల సంస్కృతిక సాంప్రదాయ ప్రదర్శనలు ఆద్యాంతం చూపర్లను అలరించాయి.ఈ కార్యక్రమంలో సందేశాత్మకమైన స్కిట్లు, ఆలోచింపజేసే ఆటపాటలు విద్యార్థుల ప్రతిభను వెలికితీశాయి. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఎలాంటి అలసట లేకుండా కార్యక్రమం పూర్తి వరకు వీక్షించారు. ఈ కార్యక్రమంలో బర్కత్పుర, హిమాయత్ నగర్, నల్లకుంట, నాచారం,హబ్సీ గూడ,తార్నాక, మేడిపల్లి,శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కార్డినల్స్, ప్రిన్సిపల్స్,వైస్ ప్రిన్సిపల్స్,స్టాఫ్ పాల్గొన్నారు.

# అట్లీ-అల్లు అర్జున్ మూవీ

## సినిమా షూటింగ్ డిలేపై అల్లు అసహనం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెతో హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ వండర్‌గా, హైఎండ్ గ్రాఫిక్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. అందుకే ఈ సినిమాకు సంబంధించిన చిన్న న్యూస్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదల తర్వాత ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌లో కొత్త ట్రెండ్ సెట్ అవుతుందని భావిస్తున్నారు. లార్జ్ స్కేల్ ప్రాజెక్ట్స్‌కు ఈ సినిమా ఫౌండేషన్‌గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుందనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై మరో టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతుండటంతో అల్లు అర్జున్ అసంతృప్తిగా ఉన్నాడని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఎ÷-లాన్ చేసిన రిలీజ్ డేట్‌కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న ఆందోళన కూడా బన్నీకి ఉన్నట్లు టాక్. ఈ నేపథ్యంలో మేకర్స్‌తో మాట్లాడి, మేకింగ్‌ను మరింత పక్కాగా ప్లాన్ చేసి షూటింగ్ వేగవంతం చేయాలని సూచించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ న్యూస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో కూడా సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్మెంట్ పెరిగింది. ఆ సినిమా కూడా భారీ పాన్ ఇండియా లెవల్‌లో తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే, అట్లీ - అల్లు అర్జున్ కాంబినేషన్ మూవీ 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాజెక్ట్స్ పూర్తయ్యే సరికి అల్లు అర్జున్ రేంజ్ గ్లోబల్ లెవల్‌కు వెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ భారీ సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# రూమర్స్‌పై చమత్కరించిన మృణాళ్ ఠాకూర్



## ఏప్రిల్ 1న పెళ్లి నిజమే

సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరియు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో 'మేము కేవలం మంచి స్నేహితులమే' అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను ఈ విషయంపై ప్రశ్నించారు. ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?' అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. ఫిబ్రవరి 14 కాదు ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!' అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, 'ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు 'మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంగా భయంకరంగా ఉంది' అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది.

# మెగాస్టార్ మూవీ.. అనస్వరకు లక్కీ ఛాన్స్!



వరుస ఫ్లాపులతో సతమతమైన మెగాస్టార్ చిరంజీవి ఈ సంక్రాంతికి బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుని మళ్లీ ట్రాక్‌లోకి వచ్చేసిన విషయం తెలిసిందే. ఆయన కథానాయకుడిగా హిట్ మెషీన్ అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో తెరకెక్కిన ఫ్యామిలీ యాక్షన్ డ్రామా -మన శంకరవరప్రసాద్ గారు-. లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటించిన ఈ మూవీ జనవరి 12న సంక్రాంతి బరిలో నిలిచిన ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌ని సొంతం చేసుకుని ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మెగా ఫ్యాన్స్‌ని సమ్మోహన పరిచింది.సంక్రాంతి బరిలో ఎన్ని సినిమాలు పోటీపడినా వాటన్నింటినీ వెనక్కి నెట్టి సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని ఔరా అనిపించింది. ఫస్ట్ షో నుంచే మంచి టాక్‌ని సొంతం చేసుకున్న ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద వరల్డ్ వైడ్‌గా రూ.300 కోట్లు రాబట్టి ఈ స్థాయిలో ఈ ఏడాది ప్రారంభంలో అత్యధిక వసూళ్లని రాబట్టిన తొలి రీజనల్ మూవీగా నిలిచింది. అంతే కాకుండా మెగాస్టార్‌లో సరికొత్త ఉత్సాహాన్ని అందించింది.

ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత మెగాస్టార్ నటించిన -విశ్వంభర- రిలీజ్‌కు రెడీ అవుతోంది. త్వరలోనే దీని రిలీజ్ డేట్‌ని మేకర్స్ అధికారికంగా ప్రకటించబోతున్నారు. ఈ సినిమా రిలీజ్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో చిరు మరో క్రేజీ మాస్ మసాలా యాక్షన్ సినిమాకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. డైరెక్టర్ బాబి కొల్లి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి ఓ భారీ యాక్షన్ డ్రామా చేయబోతున్నారు. దీన్ని దళపతి విజయ్‌తో -జన నాయగన్-, యష్‌తో -టాక్సిక్- మూవీలని నిర్మిస్తున్న కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ అధినేత వెంకట్ కె. నారాయన నిర్మించబోతున్నారు.దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ చాలా రోజులుగా జరుగుతోంది. -జన నాయగన్- చుట్టూ సెన్సార్ ఇబ్బందులు తలెత్తడంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతూ వస్తోంది. ఇటీవల సెన్సార్ వివాదం ఫైనల్‌కు చేరడంతో నిర్మాత చిరు సినిమాపై దృష్టి పెట్టినట్టుగా తెలిసింది. ఈ మూవీని తండ్రీ కూతుళ్ల అనుబంధం నేపథ్యంలో పవర్ ఫుల్ స్టోరీగా తెరపైకి తీసుకొస్తున్నారు. ఇందు కోసం చిరుకు కూతురుగా ఎవరైతే బాగుంటుందని ఇప్పటికే కొంత మంది యంగ్ క్రేజీ హీరోయిన్‌ల పేర్లను పరిశీలించిన టీమ్ ఫైనల్‌గా -రేఖా చిత్రం-, ఛాంపియన్, విత్ లవ్ చిత్రాల ఫేమ్ అనస్వర రాజన్‌ని ఫైనల్ చేసినట్లుగా ఇన్ సైడ్ టాక్.

# ఘట్టమనేని మరో వారసుడు జయకృష్ణ ఎంట్రీ

## శ్రీనివాస మంగాపురం మూవీ పోస్టర్ విడుదల

వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో 'ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని' అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఇక ఈ సినిమాకు ఆర్ ఎక్స్ 100, మంగళవారం చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా మరియు ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.




# రోషన్ హీరోగా ఏమో ఏమో ఇది మూవీ

ఛాంపియన్ హీరో రోషన్ మేక టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే క్లాసిక్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. వాలెంటైన్స్ డే సందర్భంగా శనివారం ఈ సినిమా టైటిల్‌తో పాటు 'ద ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఒక చిన్న గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు 'హిట్' సిరీస్, 'సైంధవ్' వంటి ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో మెప్పించిన శైలేష్ కొలను, ఈసారి పూర్తి భిన్నంగా రొమాంటిక్ కామెడీ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ గ్లింప్స్‌లో హీరో రోషన్ (అభయ్) తన తల్లితో అమ్మాయిల గురించి, నేటి తరం రిలేషన్ షిప్స్ గురించి చేసే కామెడీ సంభాషణలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రోషన్ సరసన 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ (అపూర్వ పాత్రలో) కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన హేషామ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.




# ఫ్రీగా సినిమా చూస్తూ.. అదే సినిమాను చంపేస్తున్నారు

టాలీవుడ్ లో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించి, ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న కొద్ది మంది దర్శకుల్లో కృష్ణవంశీ ఒకరు. ఆయన తెరకెక్కించిన ఎన్నో సినిమాలు ఘన విజయాలను సాధించాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ని ఆయన చిత్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇటీవలి కాలంలో కృష్ణవంశీ జోరు తగ్గింది. మరోవైపు, ఏదైనా సినిమా విడుదల అయిన వెంటనే... రివ్యూలు వెల్లువెత్తుతున్నాయి. వాటిలో కొన్ని నెగెటివ్ రివ్యూలు కూడా ఉంటున్నాయి. ఇలాంటి రివ్యూలు ఇచ్చే వారిపై కృష్ణవంశీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సినిమా థియేటర్లోకి వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేస్తుంటారని... ఇలాంటి వారిలో 90 శాతం మంది మూర్ఖులేనని కృష్ణవంశీ అన్నారు. టికెట్ కూడా కొనకుండా వీళ్లు ఫ్రీగా సినిమాలు చూస్తారని... వెంటనే రివ్యూలతో ప్రేక్షకులను భయపెట్టేస్తారని విమర్శించారు. వారం రోజులు ఆగితే ప్రేక్షకులు సినిమా చూస్తారని... ఈలోగానే ఆడియన్స్ ను వీళ్లు భయపెడతారని మండిపడ్డారు. సినిమా లేకపోతే మీ బతుకే లేదు... అదే సినిమాను ఎలా నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు సిగ్గు అనిపించడం లేదా? అని ప్రశ్నించారు. సినిమా కోసం ఎంతో మంది కష్టపడతారని... వాళ్ల కష్టాన్ని తక్కువ చేయొద్దని అన్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613